RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers


హైదరాబాద్ | 25 నవంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:147

# అభివృద్ధిలో కొడంగల్

## నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తాం

కొడంగల్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వార్తా 2 లో



## గౌరవెల్లి సహా.. తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇవ్వండి..

### కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్..



తెలంగాణలో గౌరవెల్లి సహా.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌ను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సెక్రెటరీ కోఆర్డినేషన్ డా.గౌరవ్ ఉప్పల్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఢిల్లీలో తన్మయికుమార్‌ను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు, వాటికి సంబంధించిన అనుమతులపై చర్చించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం మే 2025లో ఇచ్చిన 'వనశక్తి' తీర్పును ఇటీవల వెనక్కి తీసుకుందని.. దీనిపై న్యాయసలహా తీసుకొని.. అనుమతుల మంజూరు చేస్తామని తన్మయికుమార్ చెప్పినట్టు మంత్రి వివరించారు. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేస్తే.. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే అవకాశాలు పెరుగుతాయని కార్యదర్శికి వివరించినట్టు మంత్రి తెలిపారు. కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ విదేశాల్లో ఉన్న కారణంగా.. తన్మయికుమార్‌ను కలిసి.. ప్రాజెక్టుల అనుమతుల గురించి చర్చించినట్టు చెప్పారు.



ఈ నెల 26న జరుగనున్న తన కుమారుడు సూర్య ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారిని స్వగృహంలో పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## హైదరాబాద్‌లో సీపీ సజ్జనార్ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

వార్తా 3 లో

ప్రజాబలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లకు డీగ్రీ అర్హత
అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా
రిపోర్టర్లు ఇంటర్ అర్హత ఉండవలెను.
→ ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
CELL NO; 98483 84973
1-9-18/A,RAMNAGAR,
HYDERABAD. 500 020

ప్రజాబలం

25 నవంబర్ 2025 మంగళవారం

# కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ, నవంబర్ 24, (న్యూస్ పల్స్)నూతన అపిఎగా ప్రమాణం చేసిన జస్టిస్ సూర్యకాంత్.. ఆయన ఇచ్చిన 10 ముఖ్యమైన తీర్పులు ఇవే

న్యాయమూర్తి సూర్యకాంత్ 24 నవంబర్ న 53వ అపిఎ గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్టికల్ 370, మహిళా రిజర్వేషన్ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారంనాడు దేశ 53వ ప్రధాన న్యాయమూర్తి (అపిఎ) గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జస్టిస్ సూర్యకాంత్‌లో సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆయన జస్టిస్ బి.ఆర్. గవాయి స్థానంలో ఇటీవల సీజేఐగా నియమితులయ్యారు. నూతన సీజేఐ సూర్యకాంత్ ఫిబ్రవరి 9, 2027 వరకు పదవీకాలంలో కొనసాగుతారు. సుప్రీంకోర్టులో తన సుదీర్ఘ పదవీకాలంలో ఆయన అనేక ముఖ్యమైన, కీలక తీర్పులు ఇచ్చారు.హర్యానాలోని హిస్సార్‌లో ఒక సాధారణ కుటుంబం 10 ఫిబ్రవరి 1962న జన్మించిన జస్టిస్ సూర్యకాంత్ దేశ అత్యున్నత న్యాయస్థానం అత్యున్నతపద వికిచేరుకున్నారు. ఆయన హిస్సార్‌లోలా ప్రాక్టీస్ ప్రారంభించారు. తరు వాత పంజాబ్- హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ కొన సాగించారు. 2018లో ఆయన హిమాచల్ ప్ర దేశ్‌హైకోర్టుప్రధానన్యాయమూర్తిగా నియ మితులయ్యారు.

జస్టిస్ సూర్యకాంత్ 10 ముఖ్యమైన తీర్పులు

1.ఆర్టికల్ 370 పై చారిత్రాత్మక తీర్పు

జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేసే నిర్ణయాన్ని సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరు. ఈ తీర్పు గత కొన్ని సంవత్సరాలలో అత్యంత చర్చనీయాంశమైన రాజ్యాంగ నిర్ణయాలలో ఒకటి.

2. దేశద్రోహ చట్టంపై స్టే

సెక్షన్ 124o (దేశద్రోహం) పై స్టే విధించారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని సమీక్షించే వరకు దానిని అమలు చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించిన ధర్మాసనంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు.

3. పెగాసస్ స్పైవేర్ వివాదం

పెగాసస్ స్పైవేర్ కేసులో జస్టిస్ సూర్యకాంత్ విచారణ కోసం సైబర్ నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నవారిలో ఒకరు. జాతీయ భద్రత పేరుతో ప్రభుత్వానికి అపరిమిత అధికారాలు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది.

4. బిహార్ ఓటర్ల జాబితా వివాదం

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఓటర్ల జాబితా నుండి తొలగించిన 65 లక్షల మంది పేర్ల పూర్తి వివరాలను బహిరంగపరచాలని ఆయన ఎన్నికల సంఘానికి ఆదేశించడం తెలిసిందే.

5. మహిళల హక్కులు, స్థానిక సంస్థల పాలన

ఒక మహిళా సర్పంచ్‌ను పదవి నుండి తొలగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఆమె పదవిని జస్టిస్ సూర్యకాంత్ పునరుద్ధరించారు. మహిళలపై వివక్షతను అంగీకరించలేమని తన తీర్పులో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్తో సహా అన్ని బార్ అసోసియేషన్లలో 1/3 సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలని సూచించారు. ఇది ఒక చారిత్రాత్మక చర్యగా పరిగణిస్తారు.

6. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై పరిశీలన

ఇటీవల గవర్నర్, రాష్ట్రపతికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని విషయాల్లో ప్రశ్నలు లేవనెత్తున్నాయి. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలకు సంబంధించిన ముఖ్యమైన కేసులను విచారిస్తున్న రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన ఒకరు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం రావాల్సి ఉంది.

7. ప్రధాని మోదీ భద్రతా లోపంపై విచారణ

2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటన సందర్భంగా భద్రతా లోపం తలెత్తింది. దీనిపై జస్టిస్ ఇందు మల్హోత్రా అధ్యక్షతన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

8. వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (ాఖీూఖ)

వన్ ర్యాంక్-వన్ పెన్షన్ ాఖీూఖ పథకానికి ఆయన రాజ్యాంగపరమైన గుర్తింపు ఇచ్చారు. ఈ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు.

9. మహిళా హక్కులపై బలమైన వైఖరి

న్యాయ వృత్తి, సంస్థలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం కాలాన్ని బట్టి అవసరమని, కాబట్టి బార్ అసోసియేషన్లలో రిజర్వేషన్లు అవసరమని ఆయన తన ప్రత్యేక తీర్పులో స్పష్టం చేశారు.

10. రణవీర్ ఇలాహాబాడియా కేసు

అవమానకరమైన, తీవ్ర వ్యాఖ్యలపై పాడ్‌కాస్టర్ రణవీర్ ఇలాహాబాడియాను జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే సామాజిక మర్యాదలను ఉల్లంఘించే హక్కు కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.జస్టిస్ సూర్యకాంత్ అనేక జాతీయ, అంతర్జాతీయ న్యాయ సంస్థలకు సహకరించారు. ఆయన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాలక మండలిలో సభ్యుడిగా ఉన్నారు. వివిధ న్యాయ కమిటీలలో జస్టిస్ సూర్యకాంత్ చురుకైన పాత్ర పోషించారు.

# ఇకవిద్యావిధానంపై దృష్టి

ప్రధాని నరేంద్రమోదీ మెకాలే విద్యా విధానాన్ని 2035 నాటికి భారత్ నుంచి పూర్తిగా తొలగించాలనే సంకల్పం వ్యక్తం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పొచ్చు. ఇది భారత ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే సాహసోపేత ప్రయత్నం. ఇప్పటి ప్రపంచం టెక్నాలజీ ఆధారంగా వేగంగా మారిపోతుంది. ఆర్టిఫిషియల ఇంటలిజెన్స్ అంటే అంతర్జాతీయ మేధస్సు ముఖ్యంగా అమెరికా టెక్నాలజీ ప్రభావం ప్రపంచాన్ని ఒకే గ్లోబల్ విలేజ్‌గా మార్చేస్తోంది. అందువల్ల ప్రపంచ ధోరణికి అనుగుణం గా మన విద్యా విధానాన్ని మలచడం అవసరం.దేశ భవిష్యత్తు నిర్మాణానికి అఖండ పునాదిగా నిలవాల్సిన భారత విద్యా వ్యవస్థ,, నేడు లోపాలు, నిర్లక్ష్యం, అసమానతల భారంతో ఆధారాలు దెబ్బతిన్న శిఖరంలా విద్యా వ్యవస్థ క్రమంగా క్షీణిస్తోంది. విద్య కేవలం బోధన కాదు, అది ఆర్థిక స్వావలంబనకు, సాంకేతిక శక్తి సంపన్నతకు, సామాజిక న్యాయ సాధనకు మార్గం చూపే విప్లవాత్మక శక్తి. ప్రతి విద్యార్థి సక్రమంగా మానవ వనరుగా వికసిస్తే భారతదేశం జ్ఞాన విప్లవానికి కేంద్రబిందు వుగా అవతరిస్తుంది. కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యం, నిధుల లోటు, విధాన అస్పష్టత నాణ్యమైన విద్యను అడ్డుకుని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను దెబ్బతీశాయి.ఏడు దశాబ్దాల సంస్కరణలు, విద్యా కమిషన్లు, విధానాలు గుణాత్మక విద్యను అందించడంలో విఫలమయ్యాయి. అక్షరాస్యత 80.9% ఉన్నప్పటికీ ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఉన్నాయి. నూతన జాతీయ విద్యా విధానం-2020 అవకాశాలు, సవాళ్లు రెండూ కలిగి ఉన్నప్పటికీ, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా దాన్ని మలచుకుంటే విద్యలో నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుంది.భారత విద్యా వ్యవస్థలో అత్యంత ఆందోళనకర అంశం స్థూల నమోదు నిష్పత్తి క్షీణత. విద్యా స్థాయిలు పెరిగే కొద్దీ విద్యార్థుల నమోదు పడిపోవడం దేశ భవిష్యత్తుకే సవాలుగా మారింది. 'యునైటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్' ప్రకారం ప్రాథమిక స్థాయిలో నమోదు 82.2%, హయ్యర్ సెకండరీలో 35.8%, ఉన్నత విద్యలో కేవలం 28.4% మాత్రమే. నూతన విద్యా విధానం 2035 నాటికి 50% లక్ష్యం నిర్దేశించినా, ప్రస్తుత స్థితిలో అది కష్టసాధ్యం. అభివృద్ధి చెందిన దేశాలు 6?8% జీడీపీని విద్యపై ఖర్చు చేస్తే, భారత్ ఇంకా 3% కన్నా తక్కువే ఖర్చు చేస్తోంది. కొఠారి కమిషన్ సూచించిన 6% పెట్టుబడి ఇప్పటికీ నెరవేరలేదు. ఉన్నత విద్యలో సీట్ల కొరత, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఆర్థిక లోటు, మాతృభాష బోధన లోపం సమస్యలుగా మారాయి. ఫలితంగా యువత నాణ్యమైన విద్యను పొందడంలో వెనుకబడుతోంది. అందువల్ల విద్యా సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక విధానాల అమలు అత్యవసరం.భారత విద్యా వ్యవస్థ నాలుగు స్థాయిల్లో అభివృద్ధి చెందుతున్నా ప్రతి దశకు ప్రత్యేక సవాళ్లు కొనసాగుతున్నాయి. ప్రాథమిక స్థాయిలో సర్వశిక్షా అభియాన్, మిడ్‌డే మీల్స్‌తో చేరిక పెరిగినా మౌలిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత, నేర్చుకునే సమస్యలు ఉన్నాయి. మాధ్యమిక స్థాయిలో నమోదు ఎక్కువైనా బాలికల డ్రాప్ అవుట్, పాత సిలబస్, నైపుణ్యాభివృద్ధి లోపం సమస్యలుగా ఉన్నాయి. ఇంటర్మీడియట్‌లో పరీక్షా ఒత్తిడి, ఆత్మహత్యలు, అధ్యాపకుల కొరత, ప్రైవేట్ కోచింగ్ ఆధిపత్యం విద్యను భారంగా మారుస్తున్నాయి. ఉన్నత విద్యలో ఐఐటీలు, ఐఎంఎంలు అంతర్జాతీయ గుర్తింపు పొందినా, 'కేంద్ర విశ్వవిద్యాలయాలు' పరిమిత అందుబాటుతో సాధారణ విద్యార్థులకు అందని ద్రాక్షలుగా మారాయి. 'రాష్ట్ర విశ్వవిద్యాలయాలు' నిధుల కొరత, అధ్యాపకుల ఖాళీలతో బలహీనపడుతున్నాయి. 'పరిశోధన'పై ప్రతికూల ప్రభావం ఏర్పడుతోంది.వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు.. అధ్యాపకులు లేకుండా ఎలా చదువుతున్నారు, ఎలా పరీక్షలు రాస్తున్నారు, ఎలా ఉత్తీర్ణులవుతున్నారు అనేదే పెద్ద ప్రశ్న. 'ప్రైవేట్ యూనివర్సిటీలు' ఆధునిక సదుపాయాలు కలిగివున్నప్పటికీ, అధిక ఫీజుల సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేవు, వాటిలో రిజర్వేషన్ల అమలు లేదు. యూనివర్సిటీలకుఎన్ఐఆర్ఎఫ్ లో ప్రాంతీయ బలాలు కాపాడుతూ గ్లోబల్ ప్రమాణాలు సాధించడం సవాలుగా మారింది. 'స్కిల్ యూనివర్సిటీలు' స్థాపించడం ద్వారా, యువతకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నైపుణ్యాధారిత విద్యా వ్యవస్థను బలపరచడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. విద్యా అవకాశాలు విస్తరించినప్పటికీ నాణ్యతలో అసమానత పెరుగుతోంది. దీన్ని అధిగమించడానికి కేంద్ర,రాష్ట్ర సమన్వయం, స్థిరమైన నిధుల కేటాయింపు, నైపుణ్య ఆధారిత విద్యా విధానం, పరిశోధన ప్రోత్సాహం అత్యవసరం. విద్య-ఉద్యోగ అనుసంధాన లోపంతో ఇవి కేవలం నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారాలుగానే మిగిలిపోతున్నాయనడంలో సందేహం లేదు.సాంకేతికత ఆధునిక ప్రపంచాన్ని వేగంగా మార్చుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, డిజిటల్ గవర్నెన్స్, స్పేస్ రీసెర్చ్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామాలను సమర్థవంతంగా నడిపే సాధనం 'శక్తివంతమైన విద్యా విధానం'. ప్రస్తుత పరీక్షా వ్యవస్థ, మార్కులు, ర్యాంకులపై ఆధారపడటం, విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను అణచి, 'పట్టా ఉన్నా ఉద్యోగం లేని' పరిస్థితిని సృష్టిస్తోంది. సమాచార యుగంలో ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ అధ్యాపక మార్పిడి, శాస్త్ర,సాంకేతిక నైపుణ్యాలు అత్యవసరం. పాఠశాల స్థాయిలో బలమైన శాస్త్ర విద్య, నైపుణ్యాధారిత బోధన, అనుభవాత్మక పాఠ్య ప్రణాళిక అవసరం. డిజిటల్, ఇన్నోవేషన్ కోర్సులు, ఆన్‌లైన్ లెర్నింగ్ గ్రామీణ విద్యార్థులకు కొత్త అవకాశాలను ఇస్తాయి.స్థిరమైన ప్రగతికి మౌలిక వనరుల పెంపు, ఆధునిక సిలబస్, పరిశోధన ప్రోత్సాహం, నైపుణ్య ఆధారిత కోర్సులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ టెక్నాలజీ వంటి రంగాలను తప్పనిసరిగా చేరవేయాలి. యూనివర్సిటీలలో 'పారిశ్రామిక విభాగాలు' స్థాపించడం ద్వారా విద్య,ఉద్యోగ అనుసంధానం బలపడుతుంది. పాలన, ఆర్థిక సామర్థ్యం ఆధారంగా రాష్ట్రాల సంస్కరణల్లో వైవిధ్యం కొనసాగుతోంది. రాష్ట్ర యూనివర్సిటీలకు ప్రత్యేక బ్లాక్ గ్రాంట్లు, ప్రైవేట్ యూనివర్సిటీలలో 'ఫీజుల నియంత్రణ కమిషన్' ఏర్పాట్లు అవసరం. విద్యను శక్తివంతమైన సాధనంగా మార్చి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడానికి, అన్ని రాష్ట్రాలు ప్రత్యేకంగా విప్లవాత్మక మార్గదర్శిగా, అధికారిక పత్రంగా 'నూతన విద్యా విధాన పత్రం'లను రూపొందించుకోవడం అత్యవసరం.

# అభివృద్ధిలో కొడంగల్

## నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తాం

మొదటి పేజీ తరువాయి

2034 నాటికి దేశంలోనే ఒక ఆదర్శవంతమైన శాసనసభ నియోజకవర్గంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన 70 ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం వచ్చిందని, దేశం నలుమూలల నుంచి ఇక్కడికొచ్చి చూసేలా అభివృద్ధి చేసుకుని ఆదర్శవంతంగా నిలబెడుదామని చెప్పారు.

ముఖ్యమంత్రి ఈరోజు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. కొడంగల్‌లో హరేకృష్ణ సంస్థ (HKM) వారి ఆధునిక అల్పాహార వంటశాల (సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్) ను పరిశీలించారు. అనంతరం అక్షయపాత్ర ఫౌండేషన్ (Akshaya Patra Foundation) ఆధ్వర్యంలో మిడ్ డే కిచెన్ భవనానికి భూమి పూజ నిర్వహించారు.

ఇదే సందర్భంగా నియోజకవర్గంలో రూ. 103 కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసి సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు చెక్కులు, చీరలను పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కొండగల్‌ను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సంబంధించి ప్రణాళికలను ఆవిష్కరించారు.

ఆడబిడ్డలు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందన్న విశ్వాసంతోనే వారిని ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రధానమైన విద్య, నీటి పారుదల రంగం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు కొడంగల్ ఒక ప్రయోగశాలగా ఎంచుకున్నాం.

ఇంట్లో అమ్మ ఏ విధంగా ఆలోచన చేస్తుందో, అదే విధంగా అక్షయపాత్ర సహకారంతో నియోజకవర్గంలోని 312 పాఠశాలల్లో చదువుకుంటున్న 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం అల్పాహారం పెడుతున్నాం. ఏ ఒక్క విద్యార్థి ఆకలితో బాధ పడకూడదు. ఆకలితో చదువుపై శ్రద్ధ కోల్పోవద్దని విద్యార్థులకు అల్పాహారం పెట్టాలని నిర్ణయించాం. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రవేశపెడుతున్నాం.

కొడంగల్ నియోజకవర్గాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుతున్నాం. మెడికల్ కాలేజీ, వెటర్నరీ, వ్యవసాయ కాలేజీ, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఫిజియో థెరఫీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఏటీసీ, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు లేని సైనిక్ స్కూల్‌ను కొడంగల్‌లో ప్రారంభించుకోబోతున్నాం.

రేపటి తెలంగాణ పునర్నిర్మాణంలో కొడంగల్ పిల్లలను భాగస్వామ్యం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్‌ను నిర్మించుకుంటున్నాం. గొప్ప చదువు చదవాలంటే కొడంగల్ వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని క్యాంపస్‌ను నిర్మిస్తున్నాం. 16 నెలలు తిరిగే లోపు అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం.

కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్, మక్తల్, నారాయణపేట ప్రాంతాలను కృష్ణా నదీ జలాలతో తడపాలని, ప్రతి ఎకరాకు నీరివ్వాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించుకోవడమే కాకుండా దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పించాం.

భూ సేకరణ విషయంలో 95 శాతం రైతులు స్వతంత్రంగా ముందుకొచ్చి ప్రాజెక్టులు కట్టాలని భూములిచ్చారు. రేపు మంత్రివర్గంలో ఆమోదం పొందితే మూడు నెలల్లో పనులు ప్రారంభమవుతాయి. రైతులు అడిగిన ఇండ్లు, నష్టపరిహారం ఇచ్చాం. లగచర్ల, హకీంపేట, పోలెపల్లి ప్రాంతంలో రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలను స్థాపించి లగచర్ల పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తున్నాం.

కొడంగల్ ఒక గొప్ప పారిశ్రామిక కేంద్రంగా, దేశ రాజధాని ఢిల్లీ పక్కన నొయిడా అభివృద్ధి చెందినట్టుగా, తెలంగాణ నొయిడాగా తీర్చిదిద్ది కొడంగల్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం. ఇక్కడి పిల్లలకు విద్యతో పాటు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే ప్రణాళికలు చేస్తున్నాం.

ఇక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే రైల్వే లైన్ కావాలి. అందుకే వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ (వికారాబాద్, పరిగి కొడంగల్ నారాయణపేట్, మక్తల్) నుంచి కర్నాకట రాష్ట్రానికి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేశాం. 70 ఏండ్లుగా వత్తులేసుకుని ఎదురుచూస్తున్న రైల్వే లైను పనులు తొందరలోనే మొదలుపెట్టబోతున్నాం.

ఇక్కడ ఉన్న సున్నపు గునులను దృష్టిలో పెట్టుకుని కొడంగల్ మండలంలో తొందరలోనే సిమెంట్ పరిశ్రమను పెట్టి ఇక్కడ ఉద్యోగాలు కల్పించబోతున్నాం.



రాష్ట్రంలో కోటి మంది మహిళలకు పంపిణీ చేయడానికి కోటి చీరెలను సారెగా నాణ్యత కలిగిన చీరలను అందిస్తున్నాం. ప్రతి ఆడబిడ్డకు చీర అందాలి. ప్రతి ఆడబిడ్డ ఇంటికెళ్లి చీర అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

గ్రామాల్లో బడి, గుడి, తాగడానికి మంచినీరు, ఇందిరమ్మ ఇండ్లు.. కావాలి. ఇలాంటి పనులు చేయాలంటే రాబోయే సర్పంచు ఎన్నికల్లో మంచి వారిని గెలిపించుకోవాలి.. అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని 300 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అంతకుముందు మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న బస్సుకు ముఖ్యమంత్రి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ , వాకిటి శ్రీహరి , జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేడు (25 న) వడ్డీ లేని రుణాల పంపిణీ

# 3.50 లక్షల SHG లకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు





హైదరాబాద్, నవంబర్ 24 :: రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను రేపు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణి పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డేలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందయించడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరిత గతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టంచేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్దా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమీషనర్ సృజన లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ,అవినీతిని మీ జీవితములో దగ్గరికి రానియకండి

### విద్యార్థులకు ఐహెచ్ఆర్ డిజి సిఇఒ & చైర్మన్ డా.సిహెచ్ విజయమోహనరావు పిలుపు




భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (ప్రజాబలం ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్ల లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యం లో డ్రగ్స్ ,అవినీతి కి వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాడే హ్యూమన్ రైట్స్ పై విద్యార్థులకు అవగహాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డిజి సిఇఒ %఑% చైర్మన్ , డా.సిహెచ్ విజయమోహనరావు విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సమాజం ఎదుర్కొంటున్న డ్రగ్స్ మరియు లంచములు తీవ్ర పరినామం సమాజము మరియు విద్యార్థులమీద పడుతుంది అని అన్నారు. విద్యార్థి దశలోనే చక్కని ప్రవర్తన కలిగి క్రమశిక్షణతో మేలగాలని తల్లిదండ్రులను పెద్దలను గౌరవించే విధం గా ఉండాలని అన్నారు పల్లె ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చి డ్రగ్స్ భారిన పడుతూ తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని ఈ సందర్భంగా విద్యార్థులకు హితబోధ చేశారు. డ్రగ్స్ ,అవినీతిని మీ జీవితములో దగ్గరికి రానియకండి అని చెప్తూ ఫండమెంటల్ రైట్స్ గురించి వివరించారు.భారత రాజ్యాంగం భాగం%-×××% ప్రకారం మొత్తం ఆరు ప్రాథమిక హక్కులు హామీ ఇవ్వబడ్డాయి. ఇవి వ్యక్తిగత గౌరవం, వ్యక్తిత్వ వికాసం, స్వేచ్ఛలు మరియు హక్కులను రాష్ట్రం నుంచి రక్షిస్తాయి. ప్రాథమిక హక్కుల అమలుకు రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం కల్పించబడింది.

భారత రాజ్యాంగంలోని ఆరు ప్రాథమిక హక్కులు

1. సమాన హక్కు (ఆర్టికల్ 14%-18)
చట్టం ముందు సమానత్వం, మరియు మతం, వర్ణం, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది.

2. స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్ 19%-22)
మాట్లాడే స్వేచ్ఛ, వ్యక్తీకరణ, సమావేశం, సంచారం, నివాసం, వృత్తి స్వేచ్ఛలు ఇందులో ఉంటాయి.

3. దోపిడీ వ్యతిరేక హక్కు (ఆర్టికల్ 23%-24)
బలవంతపు శ్రమ, మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికత్వాన్ని నిషేధిస్తుంది.

4. మత స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్ 25%-28)
ఏ మతాన్నైనా ఆచరించడం, ప్రచారం చేయడం, ప్రచురించడం వంటి స్వేచ్ఛను హామీ ఇస్తుంది.

5. సాంస్కృతిక మరియు విద్యా హక్కులు (ఆర్టికల్ 29%-30)
పౌరుల భాష, సంస్కృతి, సంప్రదాయాలను రక్షిస్తుంది.
అల్పసంఖ్యాకులకు తమ స్వంత విద్యాసంస్థలు స్థాపించి నిర్వహించే హక్కు ఉంటుంది.

6. రాజ్యాంగ పరిహార హక్కు (ఆర్టికల్ 32)
ప్రాథమిక హక్కులు ఉల్లంఘించినపుడు సుప్రీం కోర్టు లేదా హైకోర్టును నేరుగా ఆశ్రయించే హక్కు.

ప్రధాన లక్షణాలు

న్యాయబద్ధంగా అమలులోకి వచ్చే హక్కులు
ఈ హక్కులను కోర్టుల ద్వారా అమలు చేయించవచ్చు.

తగిన పరిమితులకు లోబడి ఉండే హక్కులు
ఉదాహరణకు: మాట్లాడే స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ వంటి హక్కులకు ప్రజా శాంతి, భద్రత, నైతికత కోసం పరిమితులు ఉంటాయి.

హక్కుల వికాసంలి
2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యా హక్కు (ఆర్టికల్ 21%ూ%) చేర్చబడింది.
6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు కల్పించబడింది.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, డాఎం దిలీప్ కుమార్ జవ్వాజీ జాతీయ ఎస్టి హక్కుల చీఫ్,జిల్లా కోఆర్డినేటర్లు పెదపూడి కనక రాజు,జి. చిరంజీవ,మండల టీమ్ లీడర్లు,ముఖ్య సలహాదారు %఑% ఉపాధ్యక్షుడు డా.ఈ యేసు జీవం,అధ్యక్షుడు కొట్ర బాబు రావు,కార్యదర్శిమిస్టర్ తన్నీరు కృష్ణ,జాయింట్ సెక్రటేరియట్మిస్టర్ తెల్లం శ్రీనివాస రావు కోశాధికారిమేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం తిరిగి హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ తల్లి, తండ్రి మరియు ఉపాధ్యాయులు చెప్పు చదువును బాగా చదివి తల్లి, తండ్రులకు మంచి పేరు చర్ల అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.

## హైదరాబాద్‌లో సీపీ సజ్జనార్ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు


### రౌడీషీటర్లు నేర ప్రవృత్తి విడిచిపెట్టాలని హెచ్చరిక

### పెట్రోలింగ్ సిబ్బంది ఎంత మేర అప్రమత్తంగా ఉన్నారని నేరుగా ఆరా

### రాత్రివేళల్లో హోటళ్లు, దుకాణాలు, తెరిచి ఉంచితే కఠిన చర్యలు



హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాబలం ప్రతినిధి ): హైదరాబాద్‌లో సీపీ సజ్జనార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి 3 గంటల వరకు లంగర్‌హౌస్, టోలిచౌకి ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. రౌడీషీటర్ల ఇండ్లకు నేరుగా వెళ్లారు. రౌడీషీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవనంపై ఆరా తీశారు. నేర ప్రవృత్తి విడిచిపెట్టాలని హెచ్చరించారు. మళ్లీ నేరాల వైపు అడుగు వేస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని వారికి హితవు పలికారు. టోలిచౌకి పరిధిలో రాత్రిపూట తెరిచి ఉన్న హోటళ్లు , దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల్లోకి వెళ్లారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో షాపులు తెరిచి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు.పెట్రోలింగ్ సిబ్బంది ఎంత మేర అప్రమత్తంగా ఉన్నారు, రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అనే అంశాలపై క్షేత్రస్థాయిలో నేరుగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు, అధికారులను స్వయంగా కలుసుకుని, గస్తీ పాయింట్లు, స్పందన వేగం, సమస్యల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి.. స్టేషన్ జనరల్ డైరీ, రాత్రి చేసిన ఎంట్రీలు, డ్యూటీలో ఉన్న సిబ్బంది హాజరు వివరాలు, వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో పోలిసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎలా స్పందిస్తున్నారన్న విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు. పీపుల్ వెల్ఫేర్ పోలిసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, సేవల నాణ్యతను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. విజిబుల్ పోలిసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించిన ఆయన, నగరంలో నేరాలపై కఠినమైన పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి సమస్యకు వెంటనే స్పందించే విధంగా బృందాలు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.



హైదరాబాద్ లో మంచిర్యాల ఎమ్మెల్యే, సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.. ఈ సందర్భంగా ఆయనను శాలువా తో సత్కరించారు.

# గోదావరి జిల్లాలపైనే దృష్టంతా

కాకినాడ, నవంబర్ 24, జనసేన బలోపేతంపై దృష్టి పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలం పెంచుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా కొన్ని ఎంపిక చేసుకున్న జిల్లాల్లో పార్టీని మరింత విస్తృతం చేయాలని చూస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. సుదీర్ఘ పోరాటం తర్వాత ఏపీలో అధికారంలోకి రాగలిగారు. కూటమిలో కీలక భాగస్వామిగా మారారు. అయితే ఇప్పుడే బలపడేందుకు సరైన సమయం అని భావించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి కమిటీ నుంచి జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే గత ఏడాది అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయి కమిటీని ప్రకటించారు. అయితే ఈసారి గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తుండడం విశేషం. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పవన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గడిచిన ఎన్నికల్లో 100 స్ట్రైక్ రేట్ తో జనసేన విజయం సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. నామినేటెడ్ పదవుల్లో సైతం ప్రాతినిధ్యం తగ్గించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని చూస్తోంది. అందుకే గ్రామ, మండల కమిటీలకు ప్రాధాన్యమిస్తోంది. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయ బృందం వివిధ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు, వీర మహిళలకు సమావేశాలు నిర్వహించింది. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సూచనలను స్వీకరించింది. ఈ డేటాను ఆధారంగా చేసుకుని కమిటీల కూర్పును రూపొందిస్తున్నారు. దిగువ స్థాయి కార్యకర్తల మనోభావాలను సైతం తెలుసుకునే ప్రయత్నం చేశారు.ప్రస్తుతం ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖలో జనసేనకు ప్రాతినిధ్యం ఉంది. అందుకే ఈసారి రాయలసీమతో పాటు కోస్తా జిల్లాలపై దృష్టి పెట్టాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అక్కడి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణుల సహాయం తీసుకోవడమే కాదు.. పార్టీ బలాన్ని విస్తరించడం పై దృష్టి పట్టాలని నిర్ణయించారు. మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పడితే ప్రజల సమస్యలను త్వరగా స్పందించవచ్చని.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే జనసైనికులు జోష్ నింపే వార్త చెప్పారు పవన్ కళ్యాణ్. ఇప్పటివరకు జనసేనకు గ్రామస్థాయిలో కమిటీలు లేవు. అయితే ఈ కమిటీల ద్వారా స్థానిక సంస్థల్లో కొన్ని పదవులు దక్కించుకోవాలన్నది పవన్ ప్లాన్.

# 28న 25 బ్యాంకులకు శంఖుస్థాపన

విజయవాడ, నవంబర్ 24 అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. భారీగా నిధులు కూడా కేటాయించింది. రోడ్డుతో పాటు రైల్వే ప్రాజెక్టులను సైతం మంజూరు చేసింది. అయితే ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి అమరావతికి ఫుల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టనుంది. రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం తో పాటు ఏకంగా 25 జాతీయ, ప్రైవేటు బ్యాంకులకు సంబంధించిన నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈనెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో ఒకేసారి శంకుస్థాపనలు కూడా జరగనున్నాయి. ఇది నిజంగా రికార్డ్. ఒక విధంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టే.అమరావతిలో ఆర్బిఐ తోపాటు బ్యాంకులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలను కేటాయించింది. అందులో ఓ 12 ఎక్కరాలు రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంతో పాటు అధికారులతో పాటు సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించారు. మిగతా ఓ 38 ఎకరాల్లో దేశంలో పేరు మోసిన బ్యాంకులకు సంబంధించిన ప్రాంతీయ కార్యాలయాలు అందుబాటులోకి రానున్నాయి. సాధారణంగా బ్యాంకింగ్ సెక్టార్ అంటేనే కేంద్ర ఆర్థిక శాఖతో కూడుకున్నది. పైగా వాటి నిర్మాణాలు కూడా చాలా వేగంగా జరుపుతారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలో ఈ బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అదే జరిగితే ఆర్థిక శాఖ పరంగా కూడా అమరావతి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం ఖాయం.అమరావతి విషయంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్పార్టీ వెనక్కి తగ్గింది. వర్షాలు వచ్చే సమయంలో అమరావతికి వరద పోటు అంటూ ప్రచారం చేసేది. అయితే కేంద్రం ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో వైసిపి ఆలోచనలో పడింది.

అయితే ఇప్పుడు ఈ ఆర్థిక బ్యాంకులు అందుబాటులోకి వస్తే అమరావతిపై జరిగే వ్యతిరేక ప్రచారానికి చెక్ పడినట్టే. 2014 నుంచి 2018 మధ్య తెలుగుదేశం ఎన్డీఏలో కీలక భాగస్వామి. కానీ ఇటువంటి పరిణామాలేవి అమరావతి విషయంలో జరగలేదు. మునుపెన్నడూ లేని విధంగా అమరావతి విషయంలో కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పుడు ఆర్థిక శాఖకు సంబంధించిన బ్యాంకులు అందుబాటులోకి వస్తే అమరావతి ఆర్థిక రాజధానిగా మిగతా రాష్ట్రాలు గుర్తించడం ఖాయం. ఎందుకంటే ఒకే చోట 25 జాతీయ బ్యాంకులు, వాటి ప్రాంతీయ కార్యాలయాల ఏర్పాటు చిన్న విషయం కాదు. ఈ విషయంలో మాత్రం మిగతా రాజధానుల కంటే అమరావతి మెరుగైన స్థితిలో ఉన్నట్టే.

# కాంగ్రెస్ కు షర్మిళ మాత్రమే...

విజయవాడ, నవంబర్ 24, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు ఎవరూ కనిపించడం లేదు. కేవలం పార్టీ చీఫ్ వైస్ షర్మిల మాత్రమే యాక్టివ్ గా ఉన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లో వైస్ షర్మిల కాకుండా మరొక నేత లేరా? అన్న అనుమానం కలుగుతుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం కాదన్న నిరాశ అన్నది తెలియదు. వైఎస్ షర్మిల నాయకత్వంలో పనిచేయడం ఇష్టం లేక కావచ్చు. 2004 నుంచి 2014 వరకూ కేంద్ర మంత్రులుగా, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు వాయిస్ వినిపించడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంపై ఆ పార్టీ అగ్ర నాయకత్వం పోస్ట్ మార్టం చేసుకుంటే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి.. ఇప్పటికే వైఎస్ షర్మిల కాంగ్రెస్ ను ఒక ప్రాంతీయ పార్టీ తరహాలో నడుపుతున్నారన్న టాక్ పార్టీలో ప్రముఖంగా వినిపిస్తుంది. జేడీ శీలం, పల్లంరాజు, రఘువీరారారెడ్డి, చింతా మోహన్ వంటి వారు కూడా బయటకు రావడం లేదు. గతంలో పార్టీ ఓడిపోయినా ఒకింత యాక్టివ్ గా ఉండే వీరు ఇప్పుడు మౌనంగా ఉండటం ఆ పార్టీ పరిస్థితికి అద్దం పడుతుంది. అయితే ఏదైనా పని ఉంటే నేరుగాఢిల్లీకి వెళుతున్నారు తప్పించి వీరు రాష్ట్ర రాజకీయాల్లో పెద్దగా ఆసక్తిచూపడం లేదు. వైఎస్ ర్మిలను పీసీసీ చీఫ్ చేసిన తర్వాత పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోయిందన్న నివేదికలు పార్టీ నాయకత్వానికి అందినా అంతకు మించిన నాయకత్వం ఎవరూ లేకపోవడంతో హైకమాండ్ కూడా ఏమీ చేయలేకపోతుందంటున్నారు. అన్ని రాష్ట్రాల్లో క్రమంగా పట్టు కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ అసలు ఏమీ లేని రాష్ట్రంలో ఎందుకు చర్యలు తీసుకుంటుందంటున్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లోనూ జీరో పెర్ ఫార్మెన్స్ కాంగ్రెస్ పార్టీ చూపించింది. ఇక ఆ పార్టీలో దీర్ఘకాలంగా ఉన్న అనేక మంది నేతలు ఎక్కువ మంది వైసీపీకి,మరికొంత మంది టీడీపీలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు ఉన్న నేతలు లేటు వయసులో పార్టీ మారడం ఎందుకన్న భావనతో ఊరుకున్నారు కానీ, వారు కూడా రాజకీయంగా ఎదగాలని కోరిక ఉంటే పార్టీ ఎప్పుడో మారే వారు. చింతా మోహన్ అప్పుడప్పుడు తన వాయిస్ ను వినిపిస్తున్నప్పటికీ ఆయన పెద్దగా రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.వైఎస్ తనయగా షర్మిల కాంగ్రెస్ పార్టీని ఇంచు కూడా ఎదిగేలా చేయలేకపో?యిందన్న విమర్శలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.

# ఓఆర్ ఆర్ అడుగులు...

గుంటూరు, నవంబర్ 24, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుపై కీలకమైన అప్ డేట్ వచ్చింది. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామాల నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల సంస్థ అధికారులకు చేరాయి. కృష్ణా జిల్లా నుంచి కూడా ప్రతిపాదనలు అందనున్నాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఏలూరు, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల మీదుగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ వెళ్లే గ్రామాల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లా నుంచి ప్రతిపాదనలు ఢిల్లీకి చేరాయి. ఒకట్రెండు రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లా నుంచి కూడా ప్రతిపాదనలు జాతీయ రహదారుల సంస్థకు చేరనున్నాయి. ఆ తర్వాత కొన్ని దశల అనంతరం భూసేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది. ఏపీ రాజధాని అమరావతి ని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా అమరావతి రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు , అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతున్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలో కీలకమైన అడుగు పడింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జిల్లాలలోని 23 మండలాల పరిధిలోని 97 గ్రామాల మీదుగా వెళ్లేలాఅమరావతి ఔటర్ రింగ్ రోడ్డును డిజైన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల నుంచి అధికారులు ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు.ఈ క్రమంలోనే తాజాగా ఎన్టీఆర్ జిల్లా నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల అధికారుల వద్దకు చేరాయి.

కృష్ణా జిల్లా నుంచి ప్రతిపాదనలు రానున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని దశలు పూర్తి అయితే.. భూసేకరణ మొదలుపెట్టాలని అధికారులు భావిస్తున్నారు.

మరోవైపు 190 కిలోమీటర్ల పొడవుతో అమరావతి రాజధాని చుట్టూ ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని ప్రణాళికలు రచించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు డీపీఆర్ సైతం ఇప్పటికే ఢిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఔఊంఎ) వద్దకు చేరింది. 97 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి మైలవరం, కంచికచర్ల,, జి.కొండూరు, వీరులపాడు మండలాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్తోంది.

ఈ మండలాల పరిధిలోని 18 గ్రామాల్లో ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ నిర్మాణంపై ఇప్పటికే ఆరు గ్రామాల ప్రతిపాదనలు అధికారులకు చేరాయిఅయితే ప్రతిపాదనల్లో కొన్ని లోపాలు ఉన్నాయనే కారణంతో ఔఊ అధికారులు వెనక్కి పంపారు. దీంతో రెవెన్యూ అధికారులు వాటిని సరిచేసి, మరికొన్ని గ్రామాల ప్రతిపాదనలను చేర్చి 3ఏ ప్రతిపాదనలు ఔఊ అధికారులకు పంపించారు. భూమి వివరాలు, సర్వే నంబరులో ఎంత ఉంది.. రహదారి నిర్మాణం కోసం ఎంత భూమిని తీసుకుంటున్నారనే వివరాలు అందులో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేస్తారు. అనంతరం దిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కార్యాలయానికి.. రోడ్లు, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ అధికారులకు పంపిస్తారు.

# కమలం గూటికి కేశినేని నాని

విజయవాడ, నవంబర్ 24, విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని తిరిగి రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నట్లుంది. తన సోదరుడు కేశినేని శివనాథ్ పై ఇటీవల కాలంలో సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలతో ఆయన మరొకసారి రాజకీయంగా తానేంటో చూపాలనుకుంటున్నారు. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే కేశినేని నాని గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరినప్పటికీ, ఆయన ఇప్పుడు మనసు మార్చుకుని బీజేపీ లో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. పదేళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న కేశినేనినాని ఢిల్లీలో తనకున్న పరిచయాలతో త్వరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నాని ఏనాడూ పెద్దగా విమర్శలు ఎదుర్కొనలేదు. ఇప్పుడు తన సోదరుడితో పోల్చుకుంటే కేశినేనినాని బెటర్ అన్న పేరును బెజవాడ ప్రాంతంలో తెచ్చుకున్నారు.దీంతో కేశినేని నాని మరోసారి విజయవాడ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఇటీవల బీజేపీ కేంద్ర నాయకత్వంలోకి టచ్ లోకి వెళ్లిన కేశినేని నాని హస్తిన కు వెళ్లి పార్టీ కండువా కప్పుకోవాలని సిద్ధమవుతున్నారని తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వచ్చేఏడాది ఆరంభంలోనే ఆయన కమలం తీర్థం పుచ్చుకునే అవకాశాలున్నాయని చెబుతన్నారు. ఈ మేరకు ఆయన సన్నిహితులకు కూడా ఈ సమాచారం చెప్పినట్లు తెలిసింది.. విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే బీజేపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. అంతకు ముందుగానే కేశినేని నాని విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి తన అనుచరులును, అభిమానులను కలుసుకుని సమావేశాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. మొత్తం మీద కేశినేని తిరిగి యాక్టివ్ అవుతానని చెబుతుండటంతో కేశినేని అనుచరుల్లో పొలిటికల్ కిక్కు వచ్చిందట.

# మేయర్ పై అవిశ్వాసం...

నెల్లూరు, నవంబర్ 24, ఏపీలో వైసీపీకి మరో షాక్ తగిలింది. వైసీపీ నేత, నెల్లూరు మేయర్ స్రవంతి మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఆ దిశగా టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారు. మేయర్ స్రవంతి అవినీతికి పాల్పడుతున్నారని.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ 40 మంది కార్పొరేటర్లు మంత్రి నారాయణను కలిసి ఫిర్యాదుచేశారు. ఈ నేపథ్యంలో మేయర్ స్రవంతి మీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. తీర్మానంపై ఇప్పటికే కార్పొరేటర్లు సంతకాలు చేశారని.. సోమవారం ఎన్నికల అధికారి చేతికి అందించనున్నట్లు తెలిసింది.ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలేలా కనిపిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు నేతలు వైసీపీని వీడి కూటమి పార్టీల్లో చేరిపోయారు. మరికొంతమంది రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. ఇక వైసీపీకి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సహా పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు.. కండువాలు మార్చేశారు. దీంతో పలుచోట్ల వైసీపీ మేయర్ పీఠాలను, మున్సిపల్ ఛైర్మన్ పదవులను కోల్పోవాల్సి వచ్చింది. ఆ జాబితాలోకి నెల్లూరు కూడా చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెల్లూరు మేయర్ స్రవంతి మీద అవిశ్వాస తీర్మానం పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. నెల్లూరు మేయర్ స్రవంతి తీరును తప్పుబడుతూ.. జిల్లాకు చెందిన మంత్రి పొంగూరు నారాయణను 40 మంది కార్పొరేటర్లు కలవడం ఇప్పుడు జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది.మంత్రి నారాయణను కలిసిన కార్పొరేటర్లు మేయర్ తీరుపై ఆయనకు ఫిర్యాదు చేశారు. మేయర్ స్రవంతి దంపతులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మేయర్ దంపతులు అవినీతికి పాల్పడుతున్నారని.. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తోందని మంత్రి నారాయణకు ఫిర్యాదు చేశారు. నెల్లూరుకు కొత్త మేయర్ కావాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. కార్పొరేటర్ల వాదనతో మంత్రి నారాయణతో పాటుగా టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా ఏకీభవించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలోనే నెల్లూరు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలుస్తోంది. తీర్మానంపై కార్పొరేటర్లు సంతకాలు చేశారని.. త్వరలో ఎన్నికల అధికారికి ఇవ్వనున్నట్లు సమాచారం.

మరోవైపు నెల్లూరు కార్పొరేషన్‌లో మొత్తం 56 డివిజన్లు ఉన్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో 56 కార్పొరేటర్ పదవులను వైసీపీ గెలుచుకుంది. అయితే ఆ తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో 29 మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరిపోయారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ సహా చాలా మంది కార్పొరేటర్లు టీడీపీ కండువా కప్పుకున్నారు. అయితే మేయర్ స్రవంతి వైసీపీ కావటంతో.. సాంకేతికంగా మేయర్ పీఠం వైసీపీ ఖాతాలో ఉంది.

తాజాగా 40 మంది కార్పొరేటర్లు ఆమెకు వ్యతిరేకంగా గళం విప్పటంతో.. మేయర్ పీఠం వైసీపీ చేజారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మన్యం కాఫీకి భలే భలే డిమాండ్

విశాఖపట్టణం, నవంబర్ 24, మన్యం కాఫీకి అంతర్జాతీయంగా పేరున్న విషయం తెలిసిందే. కానీ రైతులకు సరైన ధర దక్కడం లేదని ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాఫీ కొనుగోలు ధరలను పెంచుతూ రైతులకు తీపి కబురు అందించింది మన్యం ఐటీడీఏ సంస్థ. ఈ మేరకు కాఫీ రకాన్ని బట్టి కిలోకి రూ. 10 నుంచి రూ. 50 మధ్యలో పెంచారు. అంతేకాకుండా ఇంటి వద్దే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇక కాఫీ సేకరించిన డబ్బులను రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లోని మన్యం ప్రాంతంలో పండే కాఫీ.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందింది. కాఫీ సాగుకు అనుకూలమైన చల్లని వాతావరణం ఉండటంతో.. మన్యం ప్రాంతంలో కాఫీ సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో.. దాదాపు 1.50 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఇక్కడి కాఫీ రైతులు ఏటా సుమారు 17 వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజలను విక్రయిస్తారు. అయితే కాఫీ గింజల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంటకు సరైన ధర రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాఫీ రైతులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది.2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి కాఫీ కొనుగోలు ధరల్ని పెంచినట్లు గిరిజన సహకార సంస్థ (ఐటీడీఏ) ప్రకటించింది. ఈ మేరకు బుధవారం (నవంబర్ 19) విశాఖలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ కాఫీ ధరల్ని దృష్టిలో ఉంచుకుని ధరలను పెంచారు.కాఫీ రకాన్ని బట్టి కొనుగోలు ధరలను పెంచింది గిరిజన సహకార సంస్థ. అందులో భాగంగా కిలోకి రూ. 10 నుంచి రూ. 50 వరకు పెంచారు. కిలో అరెబికా పార్చ్‌మెంట్ కాఫీ రకంపై.. రూ. 450 పెంచారు. ఇక అరెబికా చెర్రీకి రూ. 270, రోబస్టా చెర్రీకి రూ. 170 పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా కాఫీ సేకరణకు ఏజెన్సీలో ఉన్న మారుమూల ప్రాంతాలకూ తమ సిబ్బంది వెళ్తారని జీసీసీ ఎండీ కల్పన కుమారి వెల్లడించడం గమనార్హం.కాఫీ రైతుల ఇంటి వద్దే ఎలక్ట్రానిక్ కాంటాతో కచ్చితమైన తూకంతో పంటను సేకరిస్తామని వివరించారు. అంతేకాకుండా కాఫీ కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు.. రైతు బ్యాంకు ఖాతాల్లో 24 గంటల్లో జమ చేస్తామని తెలిపారు. కాగా, తాము ప్రకటించిన ధరల కంటే తక్కువకు విక్రయించి నష్టపోవద్దని కాఫీ రైతులకు కల్పన కుమారి కోరారు. ఈ మేరకు పెంచిన ధరలపై గిరిజన రైతుల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఇంతకుముందు రైతులు తమ కాఫీ పంటను అమ్మాలంటే.. అరకు, పాడేరు ప్రాంతాలకు వెళ్లి రావాల్సి వచ్చేది. ఇప్పుడు ఇంటి వద్దే సేకరిస్తే.. రైతులకు వ్యయప్రయాసల నుంచి ఉపశమనం లభిస్తుంది.నాణ్యతలో మేటిగా ఉన్న మన్యం కాఫీ గింజలకు బెంగళూరు కాఫీ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. గత సంవత్సరం మన్యం నుంచి పంపిన కాఫీ పాచ్‌మెంట్ గింజలకు.. కిలో రూ. 500 ధరతో వ్యాపారం జరిగినట్లు సమాచారం.

# నవంబర్ లోనే మామిడి
# జనవరిలోనే తాటి ముంజులు

విజయవాడ, నవంబర్ 24, ఇదేం విచిత్రం.. నవంబర్‌లోనే మామిడి కాయలా.. మార్చిలో రావాల్సినవి ఇప్పుడు దొరుకుతున్నాయంటే నమ్మశక్యంగా లేదు కదూ.. నూజివీడు రసాల కోసం విజయవాడ నుంచి కూడా వ్యాపారులు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వాతావరణంలో మార్పుల వల్లే ఇలా జరుగుతోందని అంటున్నారు. గత ఏడాదిలాగే ఈసారి కూడా తాటి ముంజలు, మామిడి కాయలు సీజన్‌కు ముందే అందుబాటులోకి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. గతేడాది కూడా మామిడి, తాటి ముంజలు ముందుగానే వచ్చాయి.

విచిత్రంగా మామిడి కాయలు నవంబర్ నెలలోనే అందుబాటులోకి వచ్చాయి. వాస్తవానికి మార్చి నెలలో మామిడి పంట దిగుబడి వస్తుంది. కానీ నూజివీడు మామిడి పండ్లు ఈ ఏడాది మార్చికి బదులుగా నవంబర్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఆగిరిపల్లి, వడ్లమాను ప్రాంతాల్లోని కొందరు రైతుల దగ్గర ఈ మామిడి కాయలు దొరకడంతో జనాలు కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది వివాహాలు, విందుల్లో ప్రత్యేక వంటకాల కోసం ఈ మామిడిని ఉపయోగిస్తారు. ప్రస్తుతం కొద్దిమంది రైతుల దగ్గర మాత్రమే ఈ కాయలు ఉండటంతో, ఉమ్మడి జిల్లాలోని చాలామంది కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. విజయవాడ నుంచి కూడా వ్యాపారులు నూజివీడు రసాల కోసం వస్తున్నారు.ఆగిరిపల్లికి చెందిన గుండుబోగుల వెంకట రమేశ్ తన స్నేహితుడి కుమారుడి పెళ్లి కోసం మామిడి కాయలు కొనుగోలు చేశారు. 82 కిలోల మామిడిని కిలో రూ.150 చొప్పున కొనుగోలు చేశారు. సాధారణ రోజుల్లో ఇదే మామిడి కిలో రూ.10-15కే వస్తుంది. ఈ ఏడాది మామిడి సీజన్ ముందుగానే ప్రారంభం కావడం ఆశ్చర్యంగా ఉంది. వాతావరణంలో మార్పుల వల్ల ఇలా జరిగి ఉండవచ్చు అంటున్నారు. గతేడాది కూడా డిసెంబర్ నెలలోనే మామిడి పండ్లు, తాటి ముంజలు అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా మామిడి పండ్లు, తాటి ముంజలు అందుబాటులోకి వచ్చాయి.ఇటీవల విశాఖపట్నంలో తాటి ముంజలు జనాలకు అందుబాటులోకి వచ్చాయి. కేవలం ఎండాకాలంలో అది కూడా మార్చి తర్వాత దొరికే తాటికాయలు నాలుగైదు నెలల ముందే జనాలకు అందుబాటులోకి వచ్చాయి. నగర శివారు ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, పద్మనాభం ప్రాంతాల నుంచి ఈ తాటికాయల్ని తీసుకొచ్చి.. విశాఖపట్నం-భీమిలి బీచ్‌రోడ్డులోని సీతకొండ దగ్గర తాజాగా విక్రయించారు. జనాలు డజను తాటి ముంజలు రూ.100 చొప్పున కొనుగోలు చేశారు. గతేడాది విజయవాడలో డిసెంబర్ నెలలోనే మామిడి పండ్లు, తాటి ముంజలు విక్రయించారు. ఈ ఏడాది కూడా విజయవాడ, విశాఖపట్నంలో సేమ్ టు సేమ్ అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అయ్యింది.

# అమరావతి విజన్ 2047..
# మీరు ఆలోచన చేయవచ్చు

విజయవాడ, నవంబర్ 24, ఏపీ రాజధాని అమరావతి రాజధాని ప్రాంతానికి 'విజన్ 2047' రూపకల్పనపై సీఆర్‌డీఏ కసరత్తు మొదలుపెట్టింది.

ఇందులో భాగంగా ఏపీ సిఆర్డిఏ ప్రజల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరిస్తోంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ 'విజన్ 2047' రూపకల్పనలో భాగంగా సర్వేను నిర్వహిస్తోంది. భవిష్యత్తు తరాలకు ఉత్తమ, సుస్థిరమైన, ఆధునిక మౌలికవసతులతో కూడిన రాజధాని ప్రాంతంగా అమరావతిని అభివృద్ధి చేయేందుకు ప్రజల అభిప్రాయాలు, సూచనలు సిఆర్డిఏకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతం మొత్తంగా 8,600 చదరపు కిలోమీటర్ల పైగా విస్తీర్ణంలో ఉంది. ఈ ప్రాంతంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాలకు చెందిన 56 మండలాలు, 900కు పైగా గ్రామాలతో పాటు విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి, తాడేపల్లి వంటి నగరాలు ఉన్నాయి.అమరావతి 'విజన్ 2047' తయారీ ప్రక్రియలో భాగంగా ప్రజలు, ప్రజాసంఘాలు, నిపుణులు, వివిధ వర్గాలలోని విషయ నిపుణుల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను ఏపీ సిఆర్డిఏ సేకరిస్తోంది. ఈ సర్వేను ఇంగ్లీష్ ఫ తెలుగులో పూర్తి చేసుకునే అవకాశం కల్పించింది.

ఇక్కడ ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా, కింద ఇచ్చిన లింక్ క్లిక్ చేయడం ద్వారా లేదా సిఆర్డిఏ అధికారిక వెబ్‌సైట్ ద్వారా సర్వేలో పాల్గొని మీ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చు. సర్వేలో అభిప్రాయాలు, సూచనలు, సలహాలు పంపడానికి చివరి తేదీ 30 నవంబర్.ఏపీ రాజధాని అమరావతి ప్రాంత అభివృద్ధిని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు, భవిష్యత్తు తరాలకు అత్యుత్తమ రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు, ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొనాలని ఏపీ సిఆర్డిఏ విజ్ఞప్తి చేసింది.

# పాకిస్తానీయుల చేతుల్లో బ్రిటన్ నగరాలు..

న్యూఢిల్లీ, నవంబర్ 24, (న్యూస్ పల్స్) బ్రిటన్.. 200 ఏళ్లు భారత్‌ను పాలించింది. మన వనరులు, సంపద మొత్తం దోచుకుపోయింది. అఖండ భారత దేశాన్ని ముక్కలు చేసింది. ఆఫ్ఘానిస్తాన్‌ను, బర్మాను మన నుంచి స్వాతంత్ర్యానికి ముందే విడగొట్టింది. ఇక స్వాతంత్ర్యం వచ్చాక పాకిస్తాన్ విడిపోయింది. బ్రిటన్ విభజించి పాలించు సిద్ధాంతం కారణంగా అఖండ భారతంలో ముస్లింలు ఒక్కటై ప్రత్యేక దేశం పాకిస్తాన్‌గా విడిపోయారు. అయితే ఇంత చేసిన బ్రిటన్.. ఒకప్పుడు ప్రపంచంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉండేది. కానీ ఇప్పుడు క్రమంగా దాని స్థానం దిగజారుతోంది. మరోవైపు బ్రిటన్‌లో స్థానికులకన్నా.. స్థానికేతరులు పెరుగుతున్నారు. ముఖ్యంగా ముస్లిం జనాభా గణనీయంగా పెరుగుతోంది.బ్రిటన్‌లోని 11 నగరాల్లో ముస్లిం జనాభా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా పాకిస్తాన్ నుంచి ఉపాధి నిమిత్తం వెళ్లి స్థిరపడినవారు కొందరు అయితే.. తమ వారు ఉన్నారని అక్రమంగా వెళ్లినవారు ఎక్కువ మంది ఉన్నారు. దీంతో క్రమంగా ఈ నగరాల్లో ముస్లిం జనాభా భారీగా పెరిగింది. ఈ నగరాల్లో ఇప్పుడు స్థానికేతే ద్వితీయ పౌరులుగా జీవిస్తున్నారు. స్థానికులు ఏమైనా అంటే వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తారు.ఈ 11 నగరాలే కాకుండా ఇతర ముస్లిం దేశాల నుంచి కూడా వేల మంది బ్రిటన్‌కు వెళ్తున్నారు. అక్కడే స్థిరపడుతున్నారు. దీంతో మరి కొన్ని నగరాల్లో కూడా ముస్లిం జనాభా పెరుగుతోంది. పాకిస్తాన్‌తోపాటు, పాకిస్తానేతర ముస్లింలు ఒక్కటై బ్రిటన్‌లో విస్తరిస్తున్నారు. దీంతో అక్కడ స్థానిక పాలన పగ్గాలు కూడా ముస్లింలు చేపడుతున్నారు. దీంతో స్థానిక సంస్కృతి దెబ్బతింటోందని బ్రిటన్ వాసులు ఆందోళన చెందుతున్నారు. తమకు పాత బ్రిటన్ కావాలని పోరాటం కూడా చేస్తున్నారు.ముస్లిం జనాభా పెరుగుదలను బ్రిటన్ పాలకులు ఇప్పటి నుంచే అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ముందుగా అక్రమ వలసదారులను పంపించి వేయాలి. తర్వాత జనాభా నియంత్రణ చర్యలు చేపట్టాలి. స్థానిక సంస్కృతిని దెబ్బతీస్తున్నవారిపై కఠినంగా వ్యవహరించాలి. లేదంటే 2050 నాటికి ముస్లిం జనాభా గణనీయంగా పెరిగి చివరకు బ్రిటిష్ పాలనా పగ్గాలు కూడా ముస్లింల చేతికి వెళ్లే ప్రమాదం ఉంది.

# కశ్మీర్ ను జల్లెడ పట్టేస్తున్నారు...

శ్రీనగర్, నవంబర్ 24, (న్యూస్ పల్స్) ఢిల్లీ ఎర్రకోట పేలుడు ఘటన తర్వాత విచారణతోపాటు సోదాలు ముమ్మరమయ్యాయి. ఉగ్రవాదుల గుర్తింపు, ఏరివేత కోసం తనిఖీలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఉగ్ర లింకులు, ఇంటలిజెన్స్ నివేదిక ఆధారంగా ఈ తనిఖీలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఫరీదాబాద్, హర్యానాలోని నుహూ, మేవాట్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తనిఖీలు జరుగుతున్నాయి. జమ్మూ కశ్మీర్‌లోనూ ఉగ్రవేట కొనసాగుతోంది. అనుమానితులను అరెస్ట్ చేస్తున్నారు. మైనర్లు కూడా ఉగ్రవాదులతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు గుర్తించారు.ఢిల్లీ ఉగ్ర ఘటనతో సంబంధం ఉన్న జమ్మూ కశ్మీర్‌కు చెందిన డాక్టర్ అదిల్, డాక్టర్ ముజమిల్ డాక్టర్ నబీ స్వగ్రామం నౌగాంలోని తనిఖీల్లో నీర్వా అడవుల్లో చాలా పెద్ద ఎత్తున ఆయుధాలు, గ్రెనేడ్లు, బాంబులు, మిగతా ఐఈడీలు దొరికాయి. వీటిని దాచిపెట్టిన షానవాజ్‌ఖాన్ అబ్దుల్ లతీఫ్ అనే ఇద్దరిని అరెస్టు చేశారు. జమ్మూ కశ్మీర్‌లో ఇంకా సోదాలు జరుగుతున్నాయి. ఉగ్రవాద లింకులు ముఖ్యంగా వైట్ కోర్ట్ ఉగ్రవాదానికి సంబంధించిన అన్ని లింకులను కూలంకశంగా వెతుకుతున్నారు. వాటిని ఏరిపారేసే పని చేస్తున్నారు.తనిఖీల్లో ముఖ్యంగా వైట్‌కోర్ట్ ఉగ్రవాదంపై పోలీసులు, ఎన్ఐఏ అధికారులు, ఇంటలిజెన్స్ అధికారులు దృష్టిసారించారు. ఉగ్ర కుట్రలను అడ్డుకోవడానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు. ఉగ్ర లింకులను తెంపేస్తున్నారు. ఈ చర్యల ద్వారా టీఏటీపీ, అమ్మోనియం నైట్రేట్ వంటి ప్రమాదకర బాంబు పదార్థాలు, ఆయుధాలు సేకరించి తీవ్రత తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. ఉగ్రవాదులు ఎలా, ఎక్కడ దాడులకు పాల్పడుతున్నారో సంస్థలు జాగ్రత్తగా గమనిస్తున్నారు.

# అమెరికాలో భారత వస్తువులపై పడని ఎఫెక్ట్

న్యూఢిల్లీ, నవంబర్ 24, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. తన 2.0 పాలనలో భారత్‌ను పూర్తిగా శత్రుదేశంగా పరిగణిస్తున్నాడు. ఆయన చెప్పినట్లుగా వినాలని హుకూం జారీ చేస్తున్నాడు. వినలేదన్న కోపంతో భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే భారత ఎగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. దీంతో అమెరికాలో భారతీయ వస్తువులకు డిమాండ్ తగ్గుతుందని భావించాడు. కానీ, ట్రంప్‌ను అమెరికన్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. మన వస్తువులనే అమెరికన్లు ఎక్కువగా నమ్ముతున్నారు. ట్రంప్ టారిఫ్‌ల కారణంగా మన వస్తువుల ధరలు పెరిగినా కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారుభారత్‌ను దెబ్బతీయాలని ట్రంప్ భావిస్తున్నాడు.. అమెరికన్లు మాత్రం మన సరుకులనే ఆదరిస్తున్నారు. భారతీయ వస్తువులే కావాలని వ్యాపారులను ఒత్తిడి చేస్తున్నారు. దీంతో టారిఫ్‌ల కారణంగా దిగుమతులు తగ్గించిన వ్యాపారులు కూడా క్రమంగా మన సరుకుల దిగుమతి పెంచుతున్నారు. ఇక భారతీ వర్గపు స్థానంలో అమెరికన్లను నియమించుకోవాలని ట్రంప్ ఆదేశించారు. కానీ ట్రంప్ ఆదేశాలను పాటించడం లేదు. అమెరికా వర్గాన్ని పెట్టుకుంటే వేతనం ఎక్కువ ఇవ్వడంతోపాటు వారు పని చేయడానికి ఇష్టపడరు. అందుకే వ్యాపారులు థర్డ్ పార్టీ విధానం ఎంచుకుని ట్రంప్‌కు షాక్ ఇచ్చారు.ఇక భారతీయ వస్తువులకు అమెరికాలో ఆదరణ అంతకంతకూ పెరుగుతోంది. దీంతో మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా 50 శాతం టారిఫ్‌లు అమలవుతున్నా.. గడిచిన అక్టోబర్‌లో మన ఎగుమతులు 14 శాతం పెరిగాయి. మన సరుకులపై నమ్మకం, డిమాండ్‌కు ఇదే నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మన సరుకుల విషయంలో ట్రంప్ చేసిన పొరపాటు కారణంగానే ఇప్పుడు అక్కడ ధరలు పెరిగాయన్న భావన అమెరికాల్లో నెలకొంది. ఈ పరిస్థితి ట్రంప్ చేసిన విధానంలో ఒక వ్యతిరేక ఫలితాన్ని చూపిస్తోంది. భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు వృద్ధి చేస్తూనే, ఆ దేశంలో వస్తువుల అందరికీ కొరత కారణంగా ధరలు పెరుగుతున్నాయి

# యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసి అఖండ త్రిశూల్ ని బహూకరించిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను, అఖండ 2 ది తాండవం నిర్మాతలు



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డివోషనల్ యాక్షన్ విజువల్ వండర్ అఖండ 2 ది తాండవం పై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 5న గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు సిద్ధంగా ఉంది. ముంబైలో సింగిల్ విడుదల చేశారు. బెంగళూరులో అద్భుతమైన ట్రైలర్ లాంచింగ్ తర్వాత ఈ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ట్రైలర్ సనాతన ధర్మాన్ని అద్భుతంగా చాటి చెప్పింది . బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను, నటి సంయుక్త, నిర్మాతలు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి అఖండ టీంని కలవడానికి సమయం తీసుకున్నారు. సినిమాలో రష్‌లను వీక్షించారు. ఈ సినిమా భారీ కాన్వాస్, భక్తి కథనం, అద్భుతమైన విలువలని ప్రదర్శించే విధానం చూసి ముఖ్యమంత్రి ముగ్ధులయ్యారు. చిత్ర యూనిట్ యోగి ఆదిత్యనాథ్‌కు సింబాలిక్ ట్రైడెంట్‌ను బహూకరించింది. అద్భుతమైన కంటెంట్ ప్రేక్షకులకు అందరిలో ప్రతిధ్వనించే భక్తి చిత్రాన్ని అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి నిర్మాతలను ప్రశంసించారు. ఈ హై-ప్రొఫైల్ సమావేశం సినిమా పాన్-ఇండియా ఎట్రాక్షన్ ని బలోపేతం చేయడమే కాకుండా ఉత్తర భారత మార్కెట్‌లో ఉత్సాహాన్ని మరింత పెంచుతుంది. విడుదల దగ్గర పడుతుండటంతో, అఖండ 2 బృందం ప్రమోషన్‌లను మరింత పెంచడానికి సన్నాహాలు చేస్తోంది,

స్టార్ పవర్, భక్తి ఇతివృత్తాలు, కీలకమైన సాంస్కృతిక వ్యక్తులకు చేరువ కావడం అఖండ 2 ను సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఈవెంట్ గా నిలిపింది. ఓ. తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట భారీ స్థాయిలో నిర్మించిన అఖండ 2ని దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తూ ఉత్తర భారతం అంతటా భారీగా విడుదల చేయనున్నారు.

# దారికొస్తున్న బంగ్లాదేశ్

న్యూఢిల్లీ, నవంబర్ 24, బంగ్లాదేశ్.. మన పొరుగున ఉన్న ఇస్లాం దేశం. భారత్‌తో విడది క్రితం వరకు బంగ్లాదేశ్ సత్సంబంధాలు కొనసాగించింది. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత.. కొత్తగా ఏర్పడిన మహ్మద్ యూనస్ ప్రభుత్వం భారత వ్యతిరేక ధోరణి అవలంబిస్తోంది. ఇందులో భాగంగా చికెన్స్ నెక్ (సిలిగుడి కారిడార్) దక్షిణ ఆసియాలోని ప్రాముఖ్యత ఎక్కువగా ఉంది. దీనిని పాకిస్తాన్, చైనాతో కలిసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోంది. 4 వేల కిమీపైగా సరిహద్దులు కలిగిన బంగ్లాదేశ్‌కు భారతదేశం సాంప్రదాయికంగా ముఖ్యమైన భాగం.కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ పాకిస్తాన్, చైనా సహకారంతో చికెన్స్ నెక్‌ను ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తోందంటూ వాదనలు వినిపిస్తున్నాయి. ఈ అంశం దక్షిణ ఆసియా భౌగోళిక సాంకేతిక, విదేశాంగ పనితీరు మరింత క్లిష్టతను తెస్తే, భారత్ మరోవైపు రెండు వైపుల ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్‌కు తెరుపునిచ్చి, మైత్రి బలపరచడంలో ఆసక్తి చూపుతోంది.బంగ్లాదేశ్ మరోవైపు, స్వంత స్వాభావిక, ఆర్థిక అవసరాల కోసం భారతదేశంతో కలిసి పనిచేయాల్సిన అవసరం తేలింది. దేశంలో తాత్కాలిక అధ్యక్షుడు చేస్తున్న చైనా, పాకిస్తాన్ సహకార ఉన్నప్పటికీ, ఉత్పాదకత, రవాణా, నీటి వినియోగాల క్రమం చూస్తే భారత్‌తో సహకారం తప్పనిసరిగా కొనసాగించడం అవసరం. ఫార్మాట్ స్కిల్‌లు, నీటి వినియోగం వంటి అంశాలు బంగ్లాదేశ్‌లో కరువు, వరదల నివారణకు భారత సహాయాన్ని కోరుతాయి.ఇప్పుడు బంగ్లాదేశ్ దిశగా వచ్చిన మార్పులు భారత అజిత్ దోవల్ వంటి వ్యూహాత్మక నిపుణులను ఆహ్వానించడం ద్వారా పరిణామాలు సానుకూలమవుతాయని చెప్పవచ్చు. తాజా సందర్భాలు సూచిస్తున్నాయి ద్విపాక్షిక మైత్రి మాత్రమే భవిష్యత్ భౌతిక సాంకేతిక దృష్ట్యా బంగ్లాదేశ్‌కు భారత అవసరం. ఈ క్రమంలో కొలంబోలో అజిత్ ధోవల్‌తో బంగ్లాదేశ్ రక్షణ మంత్రి సమావేశమయ్యారు. కీలక అంశాలపై చర్చ జరిగింది. ఇక ఇప్పుడు అజిత్ ధోవల్‌ను బంగ్లాదేశ్‌కు ఆహ్వానిస్తున్నారు.

## బూర్గంపాడు లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
## పాల్గోన్న ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో పాయం మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ప్రవేశపెట్టారని మహిళలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం దగ్గరనుండి బస్సుల పంపిణీ అన్నింటిలోనూ మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు...

# కాంగ్రెస్ పార్టీ అంటే నే స్కాంగ్రెస్

జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మీడియాతో మాట్లాడారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ ముఖ్యమంత్రి గా ఉన్నాడు. రేవంత్ వల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కుప్పకూలింది. హైదరాబాద్ లో పరిశ్రమలు ఉన్న భూములను రియల్ ఎస్టేట్ భూములు గా మర్చి 5 లక్షల కోట్ల ప్రజల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్ కుటుంబం దోచుకుంటుంది. స్వాతంత్రం ముందు దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు దోచారు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని దోస్తున్నారని అన్నారు.

మహాత్మ గాంధీ ముందు చూపు తో స్వాతంత్రము తర్వాత కాంగ్రెస్ పార్టీ ని తీసెయ్యాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే నే స్కాంగ్రెస్.పరిశ్రమలకు సంబంధించిన 10 వేల ఎకరాల భూములను రేవంత్ ప్రభుత్వం దోచుకుంటుంది. మంత్రి లక్ష్మణ్ తెలంగాణ భూముల ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ పైన కూడా ఉంది. మంత్రి గారు మీరు డిస్ట్రిక్ట్ కావద్దు. 5 లక్షల కోట్ల స్కాం వ్యవహారం పై బీజేపీ నాయకులు స్పందించాలని అన్నారు.


# కవిత వ్యూహం ఏమిటీ



హైదరాబాద్, నవంబర్ 24 కల్వకుంట్ల కవిత.. పరిచయం అక్కరలేని పేరు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముద్దుల తనయ.. మాజీ ముఖ్యమైన మంత్రి కల్వకుట్ల తారక రామారావు చెల్లె. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక నిందితురాలు. ప్రస్తుతం బీఆర్ఎస్ బహిష్కృత నేత. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు. పార్టీలోనే ఉంటూ కేసీఆర్‌కు పార్టీ వ్యవహారాలపై బహిరంగ లేఖ రాయడం.. హరీశ్‌రావు, సంతోష్‌రావు వంటి నేతలపై ఆరోపణలు చేయడంతో పార్టీ నుంచి కవితను వెళ్లగొట్టారు. ఇప్పుడు ఆమె ఒంటరి. తన జాగృతి సంస్థను చూసుకుంటున్నారు. ఈ జాగృతి పేరుతోనే ఇటీవల జనం బాటకు శ్రీకారం చుట్టారు. కానీ.. ఆమె చేస్తున్న యాత్రలో జనం మాత్రం కనిపించడం లేదు.బీఆర్ఎస్ నుంచి బహిష్కరించిన తర్వాత ఆమె 'జనం బాట' పేరిట జిల్లాల పర్యటన చేస్తున్నారు. ప్రజల మద్దతు వెళ్లి గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఆమె పర్యటనలో సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున కనిపించటం లేదు. జనం కన్నా ఆమె ఫాలోవర్స్, అనుచరులే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇక ఈ పర్యటనలో కవిత మహిళలు, రైతుల దగ్గర నుండి చేసే వారి సమస్యలు తెలుసుకోవడం, సాయంత్రం యువతను, ఇతర శ్రేణులని సమావేశాలు పూర్తి చేసి వచ్చి వారికి మందు, విందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు.కవిత జనం బాట లక్ష్యం ఏమిటన్నది ఆమె వెంట వెళ్లేవారికి గానీ, ఆమె కలుస్తున్నవారికి గానీ అర్థం కావడం లేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేవు. ఆమె పార్టీ పెట్టలేదు. తనను పార్టీ నుండి తొలగించారని ప్రకటించాలని, లేదా కొత్త రాజకీయ ప్రయాణం మొదలుపెట్టాలని కవిత యాత్రతో చెప్పాలనుకుంటోంది అనేది ప్రచారంలో ఉంది. కానీ ఈ విషయంపైనా కవిత స్పష్టత ఇవ్వడం లేదు. కేవలం హరీశ్‌రావును విమర్శించడమే లక్ష్యంగా యాత్ర సాగిస్తున్నారు. పది ఉమ్మడి జిల్లాల్లో యాత్ర పూర్తయింది. ఇప్పుడు గ్రేటర్ పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కొద్దోగొప్పో స్పందన కనిపించింది. గ్రేటర్ జిల్లాలో అమాత్రం స్పందన కూడా ఉండడం లేదు.కవిత యాత్రపై బీఆర్ఎస్ నేతలు 'పార్టీ వీరోధి', 'ద్రోహం చేశావు' వంటి ఆక్షేపణలు చేస్తూ కవితపై విమర్శలు చేస్తున్నారు. పార్టీ లోపల ఉన్న జనాభాల కారణంగా ఆమె యాత్ర పెద్ద స్పందన పొందలేదని భావిస్తున్నారు. మరోవైపు కవితకు ప్రస్తుతం మీడియా ద్వారా పెద్ద కవరేజ్ లభించడం లేదు. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు 'నమస్తే తెలంగాణ', 'సాక్షి' లాంటి పత్రికల్లో ప్రాధాన్యంగా వార్తలు వెలువడేవి, కానీ ఇప్పుడు జిల్లా పేజీలలో చిన్న ఫోటోలు పెట్టి కవిత వార్తను ఏదో ఒక మూలన ప్రచురిస్తున్నారు. దీంతో ఆమె సోషల్ మీడియానే ఎక్కువగా నమ్ముకున్నట్లు కనిపిస్తోంది.మొత్తంగా కవిత పర్యటన యథార్థ గమ్యం, సామాజికా?రాజకీయ ప్రయోజనాలు ఇంకా అర్థం కావడం ఇంకా స్పష్టంగా లేదని చెప్పవచ్చు. ఆమె నాయకత్వ యాత్ర కొనసాగితే, జనసమ్మతి, మద్దతు ఎలా మారిపోతుందో చూడవలసి ఉంటుంది.

# గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్టిన జానపద వైతాళికుడు మిద్దె రాములు

## నేడు ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు వర్ధంతి



ఒగ్గు కథ అంటే మిద్దె రాములు.. మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ. ఆయన గజ్జె కట్టి ఆడితే యూవత్ తెలంగాణ ఉర్రూతలూగింది. ఆ పల్లెపదాల పాటగాడి గొంతు గట్లమీదుగా సాగి పంట పొలాలను స్పృశించేది. తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించిపోయేవి. ఒగ్గుకథ మూలవాసంగా నిలిచిన 'మిద్దె' నేటితరం కళాకారులకు చరిత్రగా మిగిలారు. అక్షరజ్ఞానం లేకున్నా.. ఆశుకవిగా ఆయన తరతరాలకు చెరగని సాంస్కృతిక సంపదగా నిలిచిపోయారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్టిన జానపద వైతాళికుడు ఆయున. బాల్యం నుంచే పాట...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన మిద్దె రాములు గొల్ల-కుర్మ కులస్తుడు కాకపోయినా ఒగ్గుకథకు అంకితమయ్యారు. ఒగ్గుకథకు పితామహుడిగా మన్ననలు పొందారు. నేటితరం కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. 1942లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామంలో జన్మించిన మిద్దె రాములు ఐదుగురు సోదరుల్లో చిన్నవాడు. చిన్ననాటి నుంచే ఒగ్గుకథపై మమకారం పెంచుకున్న మిద్దెరాములు స్వయంకృషితో ఒగ్గుకథను ఆకళింపు చేసుకున్నారు. ప్రదర్శనలు ఇవ్వటం మొదలుపెట్టారు. గీతకార్మిక కుటుంబంలో పుట్టిన రాములు ప్రపంచవ్యాప్తంగా ఒగ్గుకథ ప్రదర్శనలిచ్చి తన ప్రతిభను చాటుకున్నారు. 50 ఏండ్లుగా ఒగ్గుకథ ప్రయాణంతెలంగాణ వాడుకభాషలో 50 ఏండ్లుగా ఒకే బృందంతో డోలు, తాళం, జగ్గు, కంజర వాయిద్యాలు మోగింపజేస్తూ ఎల్లమ్మకథ, బాలనాగమ్మకథ, దేశింగురాజు కథ, సారంగధరకథ, గంగగౌరీ, ఐదు మల్లెపూల కథలను ఒగ్గుకథలుగా చెప్పారు మిద్దె రాములు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఇక్కడి ప్రజల భాషతో సాగే ఈ కథల మధ్యలో జానపద గేయాల్ని ఆలపిస్తూ, హాస్య వ్యంగ్యోక్తులు వేస్తూ కథను రసవత్తంగా రక్తికట్టించడం రాములు అలవర్చుకున్న కళ. నిరక్షరాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలపై మంచి పట్టుండేది. ప్రాచీన పురాణాలు, చారిత్రక గాథలే కాకుండా తన కథ ద్వారా సామాజిక చైతన్యాన్ని రేకెత్తించే విధంగా కథలు చెప్పడం మిద్దెరాములు ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం లో బోనం నృత్యంతో ఉర్రుతలూగించారు. అపురూపం బోనం నాట్యంతెలంగాణ సంస్కృతీ సంప్రదాయలకు నిలువెత్తు నిదర్శనం గ్రామదేవతలకు సమర్పించే బోనం. నెత్తిన బోనమెత్తుకుని వడివడిగా నడువగలడం నేర్పుతో కూడిన ఘట్టం. ఈ పక్రియను తన జానపద కళారూపంగా మలుచుకున్నారు మిద్దె రాములు. ఒగ్గుకథ శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూ ఆయన అలవోకగా బోనం ప్రదర్శన ఇచ్చేవారు. నెత్తిన ఎత్తిన బోనంపై నిలిపిన జ్యోతి ఆరకుండా బోనంతో సహా నేలపై పడుకుని రూపాయి నాణాన్ని నోటితో తీసే ఘట్టం ప్రేక్షకులను తన్మయత్వానికి గురిచేసేది. అలాగే బోనం తలపైన పెట్టుకోని నృత్యం చేయడం, ఎగురుతూ పొర్లుదండాలు చేసే ఘటన చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. హైదరాబాద్ భాగమతి మైదానంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభలో మిద్దెరాములు ఎత్తిన బోనం ధూంధాం వేదికను ఉర్రూతలూగించింది. ఉద్యమ కెరటమై నిలిచింది. 1990లో మారిషస్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో ఆయన ఒగ్గుకథ వినిపించారు. 2010 నవంబర్ 25న ఆయన కన్నుమూశారు. ఒగ్గుకథ ఉన్నంతకాలం ఆయన పేరు ఉంటుందనడంలో సందేహం లేదు.

# జగన్, కేటీఆర్ చర్చోపచర్చలు



హైదరాబాద్, నవంబర్ 24, తెలుగు రాష్ట్రాల్లో కెసిఆర్, జగన్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసిన విషయమే. పరస్పర రాజకీయ ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా ఇద్దరు వెళ్తారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడి రాజకీయ ప్రయోజనాలకి పెద్దపీట వేశారు. అయితే ఇప్పుడు ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. వారిద్దరూ ఉమ్మడి శత్రువుగా భావించే చంద్రబాబు ఏపీకి సీఎం అయ్యారు. ఆయన సన్నిహితుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై చంద్రబాబు కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు విషయంలో కెసిఆర్ పార్టీ వైఖరి మారింది. కానీ జగన్ మాత్రం అదే శత్రుత్వంతో మెలుగుతున్నారు. ఎందుకంటే ఏపీలో నేరుగా ప్రత్యర్థి కాబట్టి. ప్రస్తుతం బెంగళూరులో ఎక్కువగా గడుపుతున్న జగన్మోహన్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ వెళ్లారు. అక్కడ భారీగా జన సమీకరణ చేశారు. హైదరాబాదు నుంచి బెంగళూరు చేరుకున్న జగన్మోహన్ రెడ్డిని తాజాగా ప్రైవేటు కార్యక్రమంలో కలుసుకున్నారు కేటీఆర్. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ రెండు పార్టీలకు చంద్రబాబుఉమ్మడి శత్రువు. ఆపై కాంగ్రెస్ అంటే వ్యతిరేక స్వభావం. బిజెపితో కలవాలనుకున్న వీలు లేని పరిస్థితి. ఏ కూటమిలో చేరే పరిస్థితి కూడా లేదు. ఇటువంటి సంకట స్థితిని ఆ రెండు పార్టీలు ఊహించి ఉండవు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం రీత్యా కెసిఆర్ అంత క్రియాశీలకంగా లేరు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారు. అయితే ఆయన నేరుగా జగన్మోహన్ రెడ్డితో చర్చలు జరపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. అసలు జగన్మోహన్ రెడ్డితో కేటీఆర్ ఏం చర్చించారు? రాజకీయంగా కలిసి అడుగులు వేయబోతున్నారా? లేకుంటే ఎన్నికల వరకు వేచి చూడాలనుకుంటున్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. అయితే తప్పకుండా కొద్ది రోజులపాటు వేచి ఉండాల్సిందేనని ఇద్దరు నేతలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2029 ఎన్నికల ముందున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుందామని నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బిజెపిని తెలుగుదేశం పార్టీ విడిచిపెట్టదు. జనసేన సైతం ఆ సాహసం చేయదు. అందుకే లేనిపోని రాజకీయాలు చేయడం కంటే గతం మాదిరిగా ఒంటరి పోరాటమే ఆ రెండు పార్టీలకు ముందున్న కర్తవ్యం. మరోవైపు జగన్మోహన్ రెడ్డితో పాటు కేటీఆర్ కు కేసులు వెంటాడుతున్నాయి. ఈ క్షణంలోనైనా వారి అరెస్టు జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. అయితే వారు జైలుకు వెళ్తే పార్టీలు ఎవరు నడుపుతారు అన్నది ప్రశ్న. ఆ ఇద్దరు నేతలకు చెల్లెళ్ల నుంచి ప్రమాదం ఉంది. తెలంగాణలో కవిత, ఏపీలో షర్మిల సోదరులను విభేదించి రాజకీయాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే చెల్లెళ్లను ఎలా కట్టడి చేయాలో తెలియక ఇద్దరు మల్ల గుల్లాలు పడుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో సైతం సెటైర్లు పడుతున్నాయి.

# పులివెందులలో జగన్ మూడు రోజుల పర్యటన

తాడేపల్లి మంగళవారం నుంచి పాటు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మూడు రోజులపాటు పులివెందుల లో పర్యటిస్తారు. మంగళవారం నాడు సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. బుధవారం నాడు ఉదయం 9గంటలకు పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్లో జరిగే వివాహానికి హాజరవుతారు, అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడతారు. అక్కడినుంచి పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి వెళతారు. అనంతరం అక్కడినుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. గురువారం నాడు ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

# టెంపుల్ కారిడార్

హైదరాబాద్, నవంబర్ 24 తెలంగాణ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోంది, ఇప్పటికే హ్యామ్ విధానంలో దాదాపు రూ.లక్ష కోట్ల రోడ్డు ప్రాజెక్టులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ముఖ్యమైన రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తాజాగా.. మరో కొత్త రహదారి అందుబాటులోకి రానుంది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నుంచి నిజామాబాద్ జిల్లాలోని బాసర వరకు ప్రతిపాదించిన ముఖ్యమైన టెంపుల్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.380 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదివారం ప్రకటించారు. తాను పంపిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయడంలో సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రతిపాదిత టెంపుల్ కారిడార్ తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను అనుసంధానించనుంది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి నిజామాబాద్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంటుంది. ధర్మపురి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భీమ్‌గల్ లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, బాసర ఆలయాలను కలుపుతూ నిర్మించనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. ఉత్తర తెలంగాణలోని ముఖ్యమైన శైవ, వైష్ణవ, శక్తి, విద్యా దేవాలయాలను ఒకే గొలుసుకట్టులో సందర్శించడానికి భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.ప్రస్తుతం ఈ పుణ్యక్షేత్రాలకు వెళ్ళడానికి ఉన్న రోడ్లు చాలా వరకు ఇరుకుగా, గుంతలతో, కొన్ని చోట్ల మరమ్మతులకు గురై ఉన్నాయి. కారిడార్ నిర్మాణం వల్ల రహదారులు వెడల్పుగా.. మెరుగైన నాణ్యతతో తయారవుతాయి. నాణ్యమైన రోడ్ల కారణంగా ధర్మపురి– బాసర మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ కారిడార్ మార్గంలో ఉన్న చిన్న పట్టణాలు, గ్రామాల ప్రజలకు పర్యాటక, వాణిజ్య రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తెలంగాణలోని ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా అంతర్జాతీయంగా విస్తరించడానికి ఈ కారిడార్ కీలకంగా మారుతుంది.ప్రస్తుతం ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, లింబాద్రి గుట్టలను కలుపుతూ ఉన్న రోడ్లు జిల్లా, రాష్ట్ర రహదారులుగా ఉన్నాయి. వీటిలో చాలా మార్గాలలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటం, వాహనాల వేగానికి అనుగుణంగా రోడ్ల వెడల్పు లేకపోవడం, కొన్నిచోట్ల భారీ వాహనాల రాకపోకలు పెరగడం వల్ల త్వరగా గుంతలు పడటం వంటి సమస్యలు ఉన్నాయి. టెంపుల్ కారిడార్ నిర్మాణం ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు.

# హైదరాబాద్ సంగతి ఏంటీ

హైదరాబాద్, నవంబర్ 24, హైదరాబాద్ 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగానే తెలుసు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టింది. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసింది. రోడ్ల విస్తరణ, ఫ్లై ఓవర్ల నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య తగ్గించింది. ఇక రక్షణ విషయంలోనూ అనేక చర్యలు చేపట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. కానీ, రెండేళ్లలో హైదరాబాద్‌కు ఆయన పెద్దగా చేసింది ఏమీ కనిపించడం లేదుతెలంగాణకు విశ్వనగరం హోదా వచ్చినా.. రాష్ట్రానికి సగం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తున్నా.. నగర అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. ఐటీ రంగం, ఇతర పరిశ్రమలు మరియు సేవలు నగర అభివద్ధిని ముందుకు నడిపిస్తున్నాయి. కోటి జనాభా దాటిన హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులే 10 లక్షల మంది ఉన్నారు. వీరిపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 15 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. అయినా నగరం గడిచిన రెండేళ్లలో పెద్దగా అభివృద్ధి చెందిన దాఖలాలు కనిపించడంలేదు. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ నగర ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారుహైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. ప్రతిపాదనలు ఉన్నా, కార్యాచరణలో అందుబాటులోకి రావడం లేదు. ముఖ్యంగా నానల్ నగర్ ట్రై జంక్షన్, బేగంపేట, రసూల్పురా వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో కొత్త ఫ్లైఓవర్‌లు, రోడ్డు విస్తరణలకు ప్రతిపాదనలు చేసినా, నిర్మాణ పనులు ప్రక్రియలోనే ఉన్నాయి.రూ.3 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో హైదరాబాద్ రోడ్డులకు కేవలం రూ.2,654 కోట్లు మాత్రమే కేటాయించారు. నీరు, డ్రెయినేజి, మెట్రోతో సహా ఇతర పనులకు మరో రూ.6 వేల కోట్లు కేటాయించారు. కానీ ఉచిత పథకాలకు రూ.లక్ష కోట్లు కేటాయించారు. హైదరాబాద్ రోడ్లకన్నా 'కళ్యాణలక్ష్మి', 'షాదీముబారక్' వంటి పథకాలకు ఎక్కువ నిధులు రూ.3,683 కోటుల కేటాయించారు.నగరంలో 24 గంటలు తాగునీరు కల్పించడం, రెయిన్ వరదలు, మెట్రో విస్తరణ వంటి ప్రాధాన్య అంశాల్లో ఆచరణలో పురోగతి లేదు, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తర్వాత ప్రజల్లో అభివృద్ధికి కొత్త ఆశలు వెలిగాయి. రాబోయే మూడేళ్లలో అయినా ప్రభుత్వం సమగ్ర దృష్టితో హైదరాబాద్‌ను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది.ఆదాయ కేంద్రమైన హైదరాబాద్ పట్టణ అభివృద్ధిపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. నూతన మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ, రోడ్డు పనులు, కనీస సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టితే, నగరం బంగారు బాతుగుడ్డు నుంచి ప్రజల నిండైన అనుభవానికి మారుతుంది. కొత్తగా మరో 10 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పరోక్షంగా మరో పది లక్షల మంది ఉపాధి పొందుతారు.

కంపెనీలు హైదరాబాద్‌కు తరలి వస్తాయి. లేదంటే బెంగళూరులా మారిపోతుంది.

# ఇక నుంచి డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్..!

హైదరాబాద్, నవంబర్ 24 తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతిని అరికట్టేందుకు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే.. సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది.

ఇన్నాళ్లు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే ఇస్తున్న 'పట్టా' (లేదా టైటిల్) విధానాన్ని ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వర్తింపజేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. ఆస్తి యజమానుల పేరు మీద పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తరుచూ వెలుగు చూస్తున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం వంటి సమస్యలను ప్రభుత్వం చాలా గౌరవంగా తీసుకుంది. ముఖ్యంగా ఆస్తి వివాదాలు ఎక్కువై కోర్టులకు ఎక్కుతుండటం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వల్లే ఈ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పుల కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు కలిసి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు.రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో మానవ ప్రమేయాన్ని తగ్గించి.. అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా.. అత్యాధునికమైన 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

ఈ టెక్నాలజీ గొప్పతనం ఏంటంటే.. ఒకసారి ఆస్తి వివరాలు ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం.ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి.డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది.రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసే విధానానికి కూడా ఈ కొత్త విధానంలో అడ్డుకట్ట పడుతుంది. వెంచర్లలో రోడ్లు, పార్కులు వంటి మౌలిక వసతుల కోసం స్థలాన్ని కేటాయించకుండా.. ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. ఇకపై.. లేఅవుట్‌లోని రోడ్లు, పార్కులను ముందే డిక్లేర్ చేసి, మిగిలిన ప్లాట్ల విస్తీర్ణం వాస్తవ భూమికి సరిపోతేనే రిజిస్ట్రేషన్లు జరిగేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నారు.ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. దీనివల్ల నకిలీ పత్రాలు సృష్టించి అమ్మే ముఠాల ఆటలు సాగవు. ఆస్తి తగాదాలు సగానికిపైగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తున్నది.కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

# తాడేపల్లిగూడెం పట్టణంలోని ఆకాశం హాస్పటల్ వద్ద ఆందోళన

తాడేపల్లిగూడెం ఆకాశం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో తాడేపల్లిగూడెం మున్సిపల్ ఉద్యోగి కంచర్ల శ్రావణి (35) అనే మహిళా మృతి చెందిందంటూ కుటుంబ సభ్యులు, బంధువులు అందోళనకు దిగారు. గ్యాస్ ప్రాబ్లం తో ఆసుపత్రిలో చేరిన శ్రావణి, సాయంత్రం హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటూ మృతి చెందింది. మొదట టెస్టులు చేసి అంతా బాగానే ఉందని వైద్యులు వెల్లడించారు. తరువాత తరువాత మహిళకు ఏదో ఇంజక్షన్ చేసారని, వెంటనే వాంతులు అయ్యాయని కొద్దిసేపటికి చనిపోయిందని మృతురాలి భర్త తెలిపాడు. మృతురాలు తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ క్లర్కుగా పనిచేస్తుంది. ఆరోగ్యంతో వచ్చిన మహిళను శవం గా మార్చి ఇచ్చారని బంధువులు కన్నీరు మున్నీరవతున్నారు.

# సీనియర్ సిటిజెన్స్ కు సన్మానం చేసిన ఎమ్మెల్యే తలసాని






**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి )** నవంబర్ 24 అభివృద్ధి కి కేరాఫ్ గా సనత్ నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్ నగర్ లోని బి కె గూడ లో గల సీనియర్ సిటిజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటిజన్స్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో సన్మానించి మెమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వయసు సైతం లెక్క పెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. 2014 లో తాను సనత్ నగర్ ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత సీనియర్ సిటిజన్ కౌన్సిల్ కు సొంతభవనం కార్యాలయం నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయంలో సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఒక కమిటీ గా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని చెప్పారు. సీనియర్ సిటిజన్స్ చేపట్టే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని, ఇక ముందు కూడా ఉంటాయని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గంలో 2014 తర్వాతనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెట్టామని చెప్పారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి గా చేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు జరగలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్, సభ్యులు అనంత రెడ్డి, కృష్ణ దేవ్ గౌడ్, సాయి, నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు సోమవారం పర్యటించారు. మంథని ప్రభుత్వ వైద్యశాలలో 12 లక్షలతో ఏర్పాటు చేసిన స్కానింగ్ మిషన్, 2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్, నూతన గదులను ప్రారంభించారు. ఎక్లాస్పూర్ లో డిఆర్డిఏ, ఏలీస్ ఖ సంస్థ సహకారంతో నాలుగు మండలాల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. తరువాత మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు



హైదరాబాద్ సోమవారం నాడు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.710 పడిపోగా, కొత్త ధర రూ.1,25,130గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.650 తగ్గి రూ.1,14,700కి చేరింది. వెండి కేజీ ధర కూడా వెయ్యి రూపాయలు తగ్గి రూ.1,71,000 వద్ద ఉంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా ఇవే రేట్లు ఉన్నాయి.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆందోళన

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలగడ్డ వద్ద గల మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆందోళన చేపట్టారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రవి కుమార్ తమపై తిట్టిపోస్తూ, కొడుతున్నారంటూ 10వ తరగతి విద్యార్థులు పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ క్షమాపణ చెప్పినప్పటికీ విద్యార్థులు నిరసన విరమించకపోవడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి వారిని క్షేమంగా పంపించారు.

## కారులో మంటలు డ్రైవర్ సజీవ దహనం

మేడ్చల్ శామీర్ పేట్ పీఎస్ పరిధిలోని ఓఆర్ఆర్ పై ఒక కారులో మంటలు చెలరేగాయి. ఘటనలో కారు డ్రైవర్ సజీవ దహనమైయాడు. టీఎస్ 03 ఎఫ్ 7688 నెంబర్ కారును రింగ్ రోడ్డు పక్కన ఆపి ఏసీ వేసుకొని నిద్రిస్తున్న సమయంలో మంటలు చెలరేగినట్టు పోలీసులు గుర్తించారు. కారులో సజీవ దహనమైన వ్యక్తి హనుమకొండ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్ (34) గా గుర్తించారు. కారు ఓఆర్ఆర్ దుండిగల్ ఎగ్జిట్ పై ఎక్కి హనుమకొండకు వెళ్తుండగా మార్గమధ్యలో శామీర్ పేట ఎగ్జిట్ దాటిన తర్వాత ఉదయం 5: 50 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కార్, మృతుడు కారులో హీటర్ వేసుకొని నిద్రిస్తున్నట్లు గుర్తించారు.

## మీర్ పేట ప్రోహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

హైదరాబాద్:- తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రోహిబిషన్ ఓ ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 14 కొత్త ప్రోహిబిషన్ ఓ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు మంజూరు చేయబడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సరూర్నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను రెండు భాగాలుగా విభజించారు. ఈ నేపథ్యంలో మీర్ పేట్ ప్రోహిబిషన్ ఓ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ మాట్లాడారు. ప్రజలకు మరింత చేరువ కావడం, సేవల వేగవంతం, నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం దృష్ట్యా ఈ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మీర్ పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు శాశ్వత భవనం ఏర్పాటయ్యేంత వరకు సరూర్నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచే తాత్కాలికంగా కార్యకలాపాలు నిర్వహిస్తామని దశరథ అన్నారు.

## పాలిటెక్నిక్ ను సందర్శించిన కవిత



వనపర్తి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం నాడు వనపర్తి పాలిటెక్నిక్ ను సందర్శించి, అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. చారిత్రక వనపర్తి ప్యాలెస్ లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ భవనం అధ్వానంగా మారడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఆందోళన వ్యక్తం చేశారు.

## మద్యం దుకాణాలను వద్దని నిరసన

సికింద్రాబాద్.. జనావాస ప్రాంతాలలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ బేగంపేట హార్మోని అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శాంతియుతంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. బేగంపేట గురుమూర్తి కాలనీ సమీపంలో గత నాలుగు సంవత్సరాలుగా మద్యం దుకాణం నడుస్తుండడం మూలంగా కాలనీవాసులు, విద్యార్థులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల మద్యం టెండర్లు పూర్తవగా వచ్చే నెల నుండి నూతన దుకాణాలు ప్రారంభం కానున్న తరుణంలో కాలనీ సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో మద్యం సేవించిన మత్తులో మందుబాబులు కాలనీకి చెందిన విద్యార్థినిలు,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. కాలనీ లోపలికి రావాలంటే భయాందోళనకు గురికావాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లే నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని మద్యం దుకాణాన్ని వేరొక చోటికి తరలించేంతవరకు పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు.

## బస్తీల అభివృద్దే ధ్యేయంగా బస్తీల పర్యటన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ బస్తీల అభివృద్దే ధ్యేయంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన బస్తీల పర్యటనలో భాగంగా సోమవారం రసూల్ పుర ( వార్డు 2) లోని శివాలయం వీధి,గన్ బజార్ కమ్యూనిటీ హాల్ ఏరియా, ఇలాహీ మజీద్ ఏరియా లలోని బస్తీలలో ఉదయాన్నే కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు .వారి ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ తాగునీరు, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ విభాగాల అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు.అనంతరం బస్తీ వాసులతో మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బస్తీలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని,గత పాలకుల నిర్లక్ష్యమే బస్తీల దుర్గతికి కారణమని, అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను తెచ్చి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు నియోజకవర్గానికి అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వంలో బస్తీలను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే గారి వెంట గణేష్ టెంపుల్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నయూమ్, మల్లేష్,నరేష్,తౌఫిక్,గౌస్ ,శ్రీహరి,యాదగిరి,యూసఫ్ భాను,స్వాతి, యాదగిరి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ – ఇంటింటి ప్రచారం:- టీడీపీ



గోనెగండ్ల ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి దేశాల మేరకు గోనెగండ్ల పట్టణంలో ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమం, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండు విడతలప్రయోజనాల గురించి వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని డోర్-టు-డోర్ ప్రచారం చేస్తూ లబ్ధిదారులకు కరపత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ గోనెగండ్ల మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు,టౌన్ అధ్యక్షులు మహాల్ రహంతుల్లా,జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి బేతల బడేసాబ్,క్లస్టర్ ఇంచార్జ్ రంగస్వామి నాయుడు,శ్రీధర్ నాయుడు,మాజీ సర్పంచ్ రంగముని,బూత్ ఇంచార్జ్లు జిఎం బాబు నాయుడు,జిఎం బాలకృష్ణ,ఐటీడీపీ రాంపురం రఫీక్,ఖంత డైరెక్టర్ కడపల రమేష్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం పై దిశానిర్దేశం చేసారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కేటీఆర్ భేటీ






హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం అయ్యారు. మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి జిహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మంగళవారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం పై కార్పొరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం చేసారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరఫున కేటీఆర్ వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండవసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పైన పోరాటం చేసిన తీరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. మొన్నటి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన తీరుపైన కేటీఆర్ అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ తెలిపారు.ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన జరగనున్న దీక్ష దివస్ ను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. దీక్ష దివస్ సంబరాలకు సంబంధించి హైదరాబాద్ నగరంలో చేయనున్న ఏర్పాట్లపైన మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ పోరాటంలో ఎన్ని ప్రయత్నాలు జరిగినా, కేసీఆర్ గారి దీక్ష తర్వాతనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని ఇంతటి గొప్ప ఘట్టాన్ని ప్రజలందరికీ మరోసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆ దిశగా ఈనెల 29వ తేదీన హైదరాబాద్ నగరంలో భారీగా దీక్ష దివస్ ను నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## భోజన నాణ్యతపై ఆగ్రహించిన విద్యార్థులు

## శ్రీ చైతన్య కాలేజ్లో ధర్నా



ఖమ్మం జిల్లా హర్షా కాంప్లెక్స్లో ఉన్న శ్రీ చైతన్య కాలేజ్లో సోమవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. కాలేజ్ హాస్టల్ అందిస్తున్న భోజనం నాణ్యత బాగాలేదంటూ పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. విద్యార్థుల ప్రకారం, గత కొన్ని నెలలుగా క్యాంటీన్లో అందిస్తున్న భోజనం రుచిగా ఉండకపోవడం, తరచూ చల్లగా పెట్టడం, శుభ్రత లోపించడంపై పలు సార్లు ఫిర్యాదు చేసినా, కాలేజ్ యాజమాన్యం స్పందించలేదని ఆరోపించారు. "పొంగల్లో రాళ్లు, కూరల్లో పురుగులు, అన్నం సరిగా ఉడకడం లేదు. ఎన్నిసార్లు చెప్పినా పరిష్కారం లేదు" అని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# వేములవాడ భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానమునకు అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున భక్తుల రద్దీ అధికంగా ఉంది. భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలిరావడం జరిగింది.

రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ వో రమాదేవి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులకు సలహాలు, సూచనలు అందజేసి అవసరమైన చర్యలు తీసుకున్నారు.



సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు భీమన్న ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తుల రద్దీ కారణంగా సందడి నెలకొంది. సోమవారం సాయంత్రం వరకు 33,539 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. అర్జిత సేవల వివరాలు కోడె మొక్కులు ,5,547. స్వామి వారి కల్యాణాలు, 94. సత్యనారాయణ స్వామి వ్రతాలు, 3. స్వామి వారి అభిషేకాలు, 29. అన్న పూజా కార్యక్రమాలు, 19. వాహన పూజలు, 06. సేవలు, 24. కుంకుమ పూజలు, 09. జరిగినట్లు రాజన్న ఆలయ ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం రోజున గృహప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా



ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో కీలకమైందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని అన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగుల విష్ణు ప్రసాద్, తిప్పాపూర్ మాజీ సర్పంచ్ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

## రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన హైదరాబాదులోని బషీర్ బాగ్ చౌరస్తాలోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం హాల్లో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, పార్టీ పరా రిజర్వేషన్లతో కాదు, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42% బి సి రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలని ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా రిజర్వేషన్ల సాధనకై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట తప్పడం సరి అయింది కాదని, 46 జీవోను రద్దు చేసి ఎన్నికలను ఆపి, కోర్టులో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని, కాదంటే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతుందని కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఈ సమావేశంలో పాల్గొన్న వకులాభరణం కృష్ణమోహన్ మాజీ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలుచేసి తీరాలని, అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తానన్న సీఎం మాట నిలుపుకొని ప్రధానిని, రాష్ట్రపతిని కల్పించి, బీసీ బిల్లుల ఆమోదంపై ఒత్తిడి పెంచాలని, అవసరమైతే ఢిల్లీని దిగ్బందించాలని, మాటతప్పి బీసీలను మోసగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు.

రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ , రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ బీసీ జనాభా దామాషా ప్రకారం మంత్రివర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బడ్జెట్లో వాటా, కోట కేటాయించాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ బలహీనవర్గాల రిజర్వేషన్ల అమలుకు, రాష్ట్ర ప్రభుత్వం బలహీనమైన జీవోల జారీ తో రిజర్వేషన్లు అమలు జరపడం లేదని, పార్టీ గుర్తులు, బీ ఫామ్స్ లేని పంచాయతీ ఎన్నికలు పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామన్నాడు విడ్డూరంగా ఉందని నరేందర్ అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారి%ష్ఠు% సంఘం నేతలు ఆర్వి మహేందర్ కుమార్ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మహిళా అధ్యక్షులు పొలాస వాసు, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శులతోపాటు గా, వివిధ బీసీ సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దుతాం

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 24** ప్రభుత్వ ఆసుపత్రులుకు వచ్చే పేద రోగులను టెస్టుల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులకు పంపొద్దు. వారిపై భారం మోపద్దు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే పేదలు. వారికి రూపాయి ఖర్చు లేకుండా పూర్తి చికిత్స చేసి పంపేలా చర్యలు తీసుకోండి."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమర్ కోరారు. ఈరోజు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి జమ్మికుంట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కేంద్ర మంత్రి సందర్శించారు.

ఈ ఆసుపత్రికి దాదాపు కోటి రూపాయల అత్యాధునిక వైద్య పరికరాలను సీఎస్సార్ నిధుల ద్వారా కొనుగోలు చేసి అందించారు. ఈసీజీ మిషన్, అల్ట్రాసౌండ్ మిషన్, మల్టిపురా మానిటర్, ఆటోక్లేవ్(లార్జ్), డయా థెర్మా మిషన్, అనెస్థిషియా వర్క్ స్టేషన్, ఈఎన్టీ హెడ్ లైట్, ఫెటల్ మానిటర్ సహా మొత్తం 15 వైద్య పరికరాలను అందించారు. ఆయా పరికరాల సేవలను ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్, కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రారంభించారు. కాసేపట్లో హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులను కూడా సందర్శించనున్నారు.



వాస్తవానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక ద్రుష్టి సారించారు. ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు టెన్త్ క్లాస్ చదివే దాదాపు 20 వేల మంది విద్యార్థులకు ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను అందించిన సంగతి తెలిసిందే త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ స్కూళ్లలో 1 నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రీ బాక్స్, వాటర్ బాటిల్ తో కూడిన కిట్స్ ను మోదీ గిఫ్ట్ పేరుతో అందించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు సీఎస్సార్ నిధులతోపాటు పలువురు వ్యాపారులు, దాతల సాయంతో నిధులు సమకూరుస్తున్నారు.

తాజాగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా బండి సంజయ్ ప్రత్యేక ద్రుష్టి సారించారు. అందులో భాగంగా జాతీయ ఖనిజాభివ్రుద్ధి సంస్థ(ఎన్ఎండీసీ) సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) రూ.4 కోట్ల నిధులను సేకరించి వేములవాడ, జమ్మికుంట, హుజూరాబాద్, హుస్నాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు చేసి అందించారు. వేములవాడలో రూ.1.5 కోట్ల వ్యయంతో దాదాపు 16 వైద్య పరికరాలను అందించిన బండి సంజయ్ ఇటీవల వేములవాడ పర్యటనలో భాగంగా ఆ ఆసుపత్రిని సందర్శించి ఆయా వైద్య సేవలను ప్రారంభించారు.

తాజాగా ఈరోజు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి జమ్మికుంట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి అక్కడ ఒక్కో ఆసుపత్రికి రూ.కోటి విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేసి అందించారు. ఈసీజీ మిషన్, అల్ట్రాసౌండ్ మిషన్, మల్టిపురా మానిటర్, ఆటోక్లేవ్(లార్జ్), డయా థెర్మా మిషన్, అనెస్థిషియా వర్క్ స్టేషన్, ఈఎన్టీ హెడ్ లైట్, ఫెటల్ మానిటర్ సహా మొత్తం 15 వైద్య పరికరాలు వీటిలో ఉన్నాయి. ఆయా పరికరాల సేవలను కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించనున్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్యల

నిజామాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది.చందూరు మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో షేక్ మూసా అనే టెన్త్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ గదిలో ఫ్యాన్ యూ ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.నిజామాబాద్ నగరానికి చెందిన స్టూడెంట్ గా గుర్తించారు.విద్యార్థి ఆత్మహత్య ఘటనను నిరసిస్తూ స్కూల్ వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి.విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు

# వీటీపీఎస్ బూడిద లారీలను అడ్డుకున్న లారీ డ్రైవర్లు

## ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు

## వీటీపీఎస్ బూడిద లారీలను లారీ డ్రైవర్లు అడ్డుకున్నారు.

విజయవాడ చత్తీస్గడ్ రహదారి ప్రక్కన లారీ డ్రైవర్లు ఓనర్లు బైటయించారు. కేవలం వీటిపిఎస్ ఏడు గ్రామాలకి బూడిద లారీలు లోడింగ్ ఇస్తున్నారని, ఇది అన్యాయమని లారీ డ్రైవర్లు నిరసన కు దిగారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లారీలకు కూడా వీటిపిఎస్ బూడిద లోడింగ్ ఇవ్వాలంటూ ఆందోళన చేసారు. డ్రైవర్ల నిరసనకు సిఐటియు నేతలు మద్దతు పలికారు.

# తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ.) నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వరకాల విజయకుమారి ఎన్నిక





**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ %u+ూా% రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిన్న హైదరాబాద్ నందు టి.జి.పి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారికి అందించాల్సిన వసతులు,సౌకర్యాల కొరకు టి.జి.పి.ఏ.కృషి చేస్తుందన్నారు. గురుకులాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పక్షాన టి. జి.పి.ఏ.శక్తివంచన లేకుండాపనిచేస్తుందన్నారు

కార్యవర్గ సమావేశ అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ నీ నియమించడం జరిగింది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయకుమారి ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు నూతనంగా టి.జి.పి.ఏ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వరకాల విజయకుమారి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళనైన నాకు జనరల్ కమిటీలో అవకాశం కల్పించినందుకు ఫౌండర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా టి.జి.పి.ఏ.ను బలోపేతం చేస్తూ గురుకుల పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్ ఉపాధ్యక్షులు కోట లోకేష్ మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు,జిల్లా కమిటీల నాయకులు మండల అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు

## సారంగపల్లి, చిర్రకుంట బిటి రోడ్డులో పిచ్చి మొక్కల తొలగింపు
## మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ చొరవ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 24:**రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా, మందమర్రి పోలీసులు ఈరోజు చిర్రకుంట మరియు సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సారంగపల్లి మరియు చిర్రకుంట గ్రామాల పరిధిలో గల బీటీ రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల వలన రహదారి వెడల్పు తగ్గిపోయి, ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు దృష్టి గోచరత తగ్గి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని గుర్తించిన పోలీసులు ఈ కార్యాచరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సారంగపల్లి మరియు చిర్రకుంట గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని, పోలీసులకు సహకరించారు.

ఈ సందర్భంగా మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మందమర్రి- ఆవడం మరియు చిర్రకుంట బీటీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ప్రజల సహాయంతో తొలగించడం జరిగిందని, తద్వారా రోడ్డు యొక్క పూర్తి వెడల్పును పునరుద్ధరించి, రోడ్డు ప్రమాదాలు నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సహకరించిన సారంగపల్లి మరియు చిర్రకుంట గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, దీనికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం, అంకితభావం అవసరమని ఆయన స్పష్టం చేశారు.

ప్రమాదాల నివారణ కోసం ఎస్సై రాజశేఖర్ ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. రోడ్లపై నిర్ణీత వేగ పరిమితిని పాటించడం అతి ముఖ్యం, అతి వేగం ప్రాణాలకు ప్రమాదకరం. ముఖ్యంగా, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనం నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనంగా, వాహనదారులు తమ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, ఇన్సూరెన్స్ వంటి అన్ని వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, రహదారి మలుపుల వద్ద, దృష్టి గోచరత తక్కువగా ఉన్న ప్రదేశాలలో మరింత అప్రమత్తంగా, నెమ్మదిగా వెళ్లాలని ఆయన కోరారు. మందమర్రి పోలీసులు ప్రజల భద్రతకు నిరంతరం కృషి చేస్తారని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి ఘన సన్మానం
## శుభాకాంక్షలు తెలిపిన మందమర్రి యూత్ నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 24:**మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన పిన్నింటి రఘునాథ రెడ్డిని గద్దె రాగడిలో గల అతని స్వగృహంలో మందమర్రి పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కార్మి,క గనుల శాఖ మంత్రివర్యులు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సారథ్యంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని మరియు రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందని యువత కలిసికట్టుగా పనిచేయాలని నాయకులకు ఆయన దిశానిర్దేశం చేసారు. ఈకార్యక్రమంలో మందమర్రి పట్టణ యూత్ నాయకులు రాయబారపు కిరణ్,

యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ బియ్యపు రవి కిరణ్, ఒజ్జ గణేష్, చోటు, ధనుక్ రాజేష్, రేగుంట కిరణ్, మేర్గు సతీష్, మణిదీప్, సాయి కిరణ్, ప్రదీప్, యాసిన్, పార్థు, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ ను విజయవంతం చేద్దాం

### బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు
### జిల్లాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ










**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని గులాబీ శ్రేణులకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు చోట్ల పార్టీ శ్రేణులతో సమావేశమై దీక్షా దివస్ విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు అలానే ఖమ్మం నగరంలో పర్యటించిన ఆయన ముందుగా బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాదరావు సోదరుడు మధుసూదన రావు కుమార్తె రేష్మా చౌదరి వివాహం పృథ్వీ కృష్ణ తో ఇటీవల జరగగా ఖమ్మం కార్పొరేషన్ లో వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిక్కిలినేని నరేంద్ర మాతృమూర్తి ప్రమీల రాణి ఇటీవల మృతి చెందగా నేడు దశదిన కర్మ ఖమ్మం లోని ఓ ప్రైవేట్ రిసార్ట్స్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి నామ పాల్గొని ప్రమీల రాణి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుమారులు నరేంద్ర, నాగరాజు కుటుంబ సభ్యులు నామ పరామర్శించారు. ఆ తర్వాత టిడిపి ఆవిర్భావ జిల్లా అధ్యక్షులు దివంగత నేత కుతుంబాక బసవనారాయణ సతీమణి సరస్వతి అధ్యాపకారాలుగా పదవి విరమణ చేసి ఇటీవల వయోభారంతో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఒక రిసార్ట్స్ లో నిర్వహించిన ఆమె పెద్ద కర్మకు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

వారి కుమారులు పంచాయత్ రాజ్ డీ.ఈ శ్రీనివాస్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్, డాక్టర్ శ్రీరామ్ సహ కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. అనంతరం వైరా పట్టణం లో పర్యటించి శాంతి నగర్ లో మాజీ సర్పంచ్ ,పార్టీ మహిళా విభాగం నాయకులు సక్కుబాయి నివాసానికి వెళ్లి ఇటీవల కాలు ఫ్రాక్చర్ కాగా వివరాలు అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు అలానే వైరా పట్టణం లోని మధిర రోడ్డు నందు సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ టీచర్ నాగబత్తిని భాస్కర్ రావు, నాగవేణి ల కుమారుడు సత్యర్ధి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ కనకమేడల సత్యనారాయణ బెల్లం వేణు గొడ్డేటి మాధవరావు మోరంపూడి ప్రసాద్ రావు బాణాల వెంకటేశ్వర్లు మరికంటి రేణుబాబు మాజీ ఎంపీపీ కృష్ణార్జున రావు షేక్ లాల్ మహమ్మద్ జవ్వాజి పెద్ద భద్రయ్య, వెంకట అప్పారావు, కామినేని శ్రీనివాసరావు మాదినేని ప్రసాద్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, దేవరాజు, ఏదునూరి శ్రీను, గోపి, గోపాలరావు, వాసు, సత్యం బాబు, చక్రవర్తి, సత్యానందం, యువనాయకులు కృష్ణ ప్రసాద్, రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# ముంపు గ్రామాల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తా.

**యువ నాయకత్వానికి మద్దతు ఇవ్వండి.**
**తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీర్లవంచ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు మిడ్ మానేరు రిజర్వాయర్ లో ముంపునకు గురి అయిన విషయం అందరికీ తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం ముంపు గ్రామాల బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూనే పది సంవత్సరాలు గడిపి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఆనాడు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి రెండు సంవత్సరాల కాలం గడిచిన నేటి వరకు ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, ఏ ప్రభుత్వము కూడా ముంపు గ్రామాల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క అవకాశం ఇచ్చి యువ నాయకత్వం ఎలా ఉంటుందో, ప్రజల సమస్యలపై పోరాటం ఎలా చేయాలో, వేములవాడ అర్బన్ మండలం ఆర్ అండ్ ఆర్ చీర్లవంచ గ్రామానికి చెందిన చల్లా వైష్ణవి అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో దిగనుంది. ఈ సందర్భంగా చల్లా వైష్ణవి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామానికి గత ప్రభుత్వాలు ఎలాంటి న్యాయం చేయలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే గాలికి వదిలేసారని, తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే చీర్లవంచ గ్రామ రూపు రేఖలు మార్చడానికి, సమస్యలను తీర్చడానికి, గ్రామ ప్రజానీకానికి, యువతకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని, సమస్యల పరిష్కారం కోసం అలుపు ఎరుగని పోరాటం చేస్తానని ఆమె తెలిపారు. చీర్లవంచ ముంపు గ్రామానికి నేటి వరకు చాలామంది కుటుంబాలకు కనీసం ప్రభుత్వం ఇవ్వాల్సిన నివేషణ స్థలాలు ఇవ్వలేదని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు రావలసిన రెండు లక్షల రూపాయల ప్యాకేజీ ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా యువనాయకత్వానికి ప్రజలు పట్టం కట్టి సమస్యలపై పోరాటం చేపించాలనే ఆమె విజ్ఞప్తి చేశారు. చీర్లవంచ గ్రామ అభివృద్ధి కోసం సాఫ్ట్వేర్ ఉద్యోగం వదిలి సమస్యల పోరాటానికి సిద్ధమవుతున్నానని చీర్లవంచ గ్రామ ప్రజలు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తన తండ్రి చల్ల బాలరాజు చీర్లవంచ గ్రామం కోసం గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. పలుమార్లు జిల్లా కలెక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు చీర్లవంచ గ్రామ సమస్యలపై వినతి పత్రాలు అందజేసినప్పటికీ, కలెక్టర్లు, అధికారులు మారారే తప్ప చీర్లవంచ గ్రామనీ కి ఎవరు కూడా న్యాయం చేయలేదని ఆమె ఎద్దేవా చేశారు.

# మన్నికలేని ఆట స్థలంను తీర్చిదిద్దిన మణికొండ మునిసిపాలిటీ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 నవంబర్ 2025**మణికొండ పురజనుల చిరకాల కోరిక మేరకు క్రికెట్ స్టేడియంను ఏర్పాటు చేయడం హర్షించతగ్గ విషయమేనని మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ తెలియ పరుస్తూ, యువత ఆటలు ఆడుకోవడానికి ఆట స్థలాలను తీర్చి దిద్దడం ఎంతో ఉపయోగ కరమనీ, అందుకు ప్రభుత్వ స్థలాలను మెరుగు పరచడం సరియైన చర్యగా ఉన్నదని అందులో భాగంగా సోమవారం రోజున స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులతో పాటు క్రికెట్ స్టేడియంను పరిశీలించడం జరిగినది. అట్టి ఆట స్థలం ఏర్పాటు చేయడానికి గాను ఫ్లడ్ లైట్లు, ప్రాక్టీస్ నెట్లు, కూర్చోవడానికి బెంచీలు, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తది తర ఏర్పాట్లకు మే 2025 లో కాంట్రాక్టర్ల కొటేషన్ కోరడమైనది.



గతంలోనే ఏర్పాటు గావించిన లైట్ స్తంభాలకు కనీసం ఫ్లడ్ లైట్లు కూడా బిగించకుండా పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి పైన తెలిపిన అసలైన పనులు ఏమి చేయకుండా, కేవలం టీన్లతో కూడిన పెవిలియన్ కట్టడం, నామ మాత్రపు పచ్చిక బయళ్ళు వేసి మమ్మహా అనిపించి, జిల్లా ఇంచార్జి మంత్రితో ప్రారంభోత్సవం చేయడానికి గాను మూడు కోట్ల ప్రజాధనం వెచ్చించడం జరిగినది.

వాస్తవానికి వారం కూడా తిరగక ముందే మన్నిక లేని పచ్చ బయళ్ళు పెచ్చులూడడం వింతగా, విడ్డూరంగా



ఉన్నదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇకపోతే పైన తెలిపిన కొటేషన్ ప్రకారం ఏ పద్దుకు ఎంత ఖర్చు అయినదో ప్రజలకు తెలియ పరచవలసిన కనీస ధర్మం అధికారులకు ఉన్నందున ఖర్చుల చిట్టా జాబితా శ్వేత పత్రం విడుదల చేయాలని, నాణ్యత లేని ఆటస్థలం పనులను మణికొండ మునిసిపల్ అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్ తో సరి చేయించి ప్రజలకు అందుబాటులోకి తొందరగా తీసుకురావాలని స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, జై రామ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దస్తగిర్, నరేష్, నగేష్, బిందు, రేఖ, దేవి ప్రియ, సముద్రాల రమేష్, శేఖర్, ఆదర్శ్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత
## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర సారధి నగర్ లలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన పద్మావత్ నిరంజన్ కు 60,000 రుద్ర స్వరూప రాణి కి 32,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 చెక్కులకు కలిపి 92,500 మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయంఅందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు ఖమ్మం నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. పేద ప్రజలకు తామ ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు కాటం కొమురయ్య జెట్ట కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వరరావు కాటం యాదయ్య శనిగరం ఉప్పలయ్య ఎమ్మే రామకృష్ణ తుపాకుల నాగేశ్వరరావు మరాటి బీరేష్ గోనెల రవిశంకర్ మంగ యాదయ్య వట్టికూటి ఉమాదేవి సుధగాని మల్లికార్జున్ సుధగాని నరేష్ రుద్ర సదానందం పసుమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి ను కలిసిన కార్పొరేటర్ చామకూరి వెంకట్ నారాయణ



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ని నియమించిన సందర్భంగా ఈ రోజు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఇంటికి వెళ్లి నాగండ్ల దీపక్ చౌదరి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా గోపాల్ గణేష్ మరియు

## మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి వేడుకలు,
## చుంచు లక్ష్మయ్య విగ్రహం లక్షెట్టిపేట పట్నంలో పెట్టాలని బీసీ డిమాండ్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 24 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి వేడుకల నాయకులు మాట్లాడుతూ... సందర్భంగా చుంచు లక్ష్మయ్య విగ్రహం లక్షెట్టిపేట పట్నంలో పెట్టాలని బీసీ సమాజ్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ లక్షెట్టిపేట పట్టణంలో ఉత్కూర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...

చుంచు లక్ష్మయ్య విగ్రహాన్ని లక్షెట్టిపేట పట్టణంలో పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ రోజు నుంచి మళ్లీ వచ్చే జయంతి లోపు విగ్రహం స్థాపిస్తామని అన్నారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి 1979 నుండి 1983 వరకు ఎమ్మెల్యేగా కొనసాగిన చుంచు లక్ష్మయ్య నీ స్ఫూర్తిగా తీసుకుని అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులు అందరూ అన్ని పార్టీల్లో ఎమ్మెల్యేలుగా బీసీ సోదరులు పోటీచేయాలని అన్నారు.అత్యధిక బీసీ జనాభా కలిగిన పాత లక్షెట్టిపేట నియోజకవర్గం లో మొదటి బిసి ఎమ్మెల్యే గా వ్యవహరించిన లక్ష్మయ్యకు లక్షేటి పేట పట్టణంలో విగ్రహం ఏర్పాటుచేసి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.లక్షెట్టిపేట నియోజకవర్గం నుండి మంచిర్యాల నియోజకవర్గంగా ఏర్పడ్డ తర్వాత ఇప్పటివరకు ఏ ఒక్క పార్టీ బిసిలకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు ఎలాంటి సోషల్ మీడియా లేనప్పుడే లక్ష్మయ్య ఎస్సీ ఎస్టీ బీసీలను చైతన్యపరిచి అగ్రవర్ణ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడినటువంటి మహా నాయకుడని అన్నారు.ఆదిపత్య వర్గాల ఆగడాలను పూర్తిస్థాయిలో ఎదిరించిన ఎదిరించిన ఏకైక బిసి నాయకులు చుంచు లక్ష్మయ్య అని కొనియాడారు.మంచిర్యాల నియోజకవర్గంలో 60% బీసీ ఓటర్లు ఉన్న ఇప్పటివరకు ఏ ఒక్కపార్టీ కూడా బిసి నాయకున్నికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీ బీసీ నాయకులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అన్నారు.ఇప్పటికైనా బీసీ నాయకులు చెంచు లక్ష్మయ్య స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమం పాల్గొన వారు బీసీ సమాజ్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్,ఎమ్మెల్యే క్యాండిడేట్స్

కర్రె లచ్చన్న,మాజీ జెడ్పిటిసి చుంచు చిన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి,బీసీ నాయకుడు తుల మధు నివాళులర్పించారు.

## త్వరలో ఫ్రూట్ మర్చంట్ చిరకాల కళ మంత్రి తుమ్మల సారధ్యంలో నెరవేరబోతుంది
## ఆత్మీయ సమ్మేళనంలో యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 ప్రజాబలం** ఖమ్మం హోల్ సేల్ ఫ్రూట్ మార్చంట్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్యఅతిథిగా డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొని మాట్లాడారు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సంకల్పంతోనే ఫ్రూట్ మర్చంట్స్ కు స్థలం ఖానాపురం ఇండస్ట్రీ ఏరియా లో మూడున్నర ఎకరాలు లభించిందని సంక్రాంతి కంటే ముందు శంకుస్థాపన చేస్తామని అన్నారు ఫ్రూట్ మర్చంట్ వ్యాపారస్తులు కష్టపడే ప్రతి రూపాయిని కూడా మీ కుటుంబం కోసం ఖర్చు పెట్టుకోవాలాని సూచించారు ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు అందరూ కలిసికట్టుగా ఉండి వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెంది కస్టమర్లకు (ప్రజలకు) సరసమైన ధరలకు నాణ్యమైన పండ్లు లను అందించి వారి మనులను పొంది మన ఖమ్మం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని కోరారు . ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పండ్లు తోట మీద ఆధారపడే 30 వేల నుండి 50 వేల రైతులు కు లబ్ధి చేకూరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దీపక్ చౌదర్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార 38వ డివిజన్ కార్పొరేటర్ షౌకత్ ఆలీ ఖమ్మం హోల్ సేల్ ఫ్రూట్ మార్చంట్ వెల్ఫేర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె జానీ మియా , జనరల్ సెక్రటరీ ఏ. శ్రీనివాస రావు , గౌరవ అధ్యక్షులు జి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్దుల్ నబి జనరల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర్లు ట్రెజరర్ ఎండీ ఉస్మానియా అలీ అడ్వైజర్ ఏ. మల్లికార్జున్ రావు మెంబెర్స్ ఎస్.కె ఖాసీం ఎస్.కె కరీం లు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల ప్రక్రియ పున:పరిశీలన
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 24 :** రాజ్యాంగ నిబంధన,తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం,జనాభా ప్రాతిపదికన ప్రకారం ఎస్.సి.,ఎస్.టి. రిజర్వేషన్ వారి జనాభా సంఖ్య కంటే తక్కువగా ఉండకూడదని,అదే విధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో బి.సి.డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లాలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని 306 గ్రామ పంచాయతీలు,2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న నియమావళి ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. భీమారం మండలంలో ఎస్.సి.30.2 శాతం, ఎస్.టి. 20.15 శాతం (మొత్తం 50.35 శాతం) బి.సి.0,కాసిపేట మండలంలో ఎస్.సి. 21.06 శాతం,ఎస్.టి. 29.40 శాతం (మొత్తం 50.46 శాతం),బి.సి.0, కోటపల్లి మండలంలో ఎస్.సి.37.77 శాతం, ఎస్.టి.9.63 శాతం (మొత్తం47.4 శాతం) , బి.సి.0,మందమర్రి మండలంలో ఎస్.సి. 33.41 శాతం,ఎస్.టి. 16.39 శాతం(మొత్తం 49.8 శాతం),బి.సి. 0, నెన్నెల మండలంలో ఎస్.సి.29.96 శాతం, ఎస్.టి.15.20 శాతం (మొత్తం 45.16 శాతం), బి.సి.0,ప్రకారంగా నమూనా రిజర్వేషన్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినట్లయితే నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ దాటుతుందని,ఈ కారణంగా వెనుకబడిన తరగతులకు(బి.సి.లకు)రిజర్వేషన్ల కేటాయింపు జరగడం లేదని తెలిపారు.

తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నాచారం లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

## డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి












**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 24:** డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ నాచారం, ఘట్ కేసర్ లలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కాప్రా ఆబ్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ల ను శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎంఎల్ఏ సుదీర్ రెడ్డి, ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని అన్నారు. ఆబ్కారీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు స్థలాలు అందించి వాటికి నూతన భవనాల నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి నివేదిస్తామని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించుకునేందుకు, వీటి నియంత్రించేందుకు వీటి మూలాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం ఎక్సైజ్ శాఖ నిరంతరం అన్నివిధాల కృషి చేయాలన్నారు. కొత్తగా మంజూరైన అబ్కారీ స్టేషన్ల భవనాల కోసం స్థలాలు, నిర్మాణనికై నిధుల కోసం సీఎంతో సంప్రదించి మంజూరు చేయిస్తామన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, వారిని చైతన్యవంతులను చేయాలన్నారు.

## సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల బృందం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రాజెక్టును నిపుణుల బృందం పరిశీలించింది, ప్రభుత్వ అనుమతులు తీసుకొని, పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు, తాగునీరు కావడంతో ఎలాంటి కెమికల్స్ వాడకుండా, రివిట్మెంట్ పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు, సింగూరు ప్రాజెక్టుకు ప్రత్యామ్నయంగా, కాపర్ డ్యాం, ఏర్పాటు సాధ్యం కాదన్నారు నిపుణులు, విడుతలవారీగా ప్రాజెక్టులో నీటిని కాళీ చేసి, పనులు చేయాలని నిర్ణయించారు, ఇలా చేస్తే హైదరాబాద్, తో పాటు ఉమ్మడి మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలకు తాగునీటి కొరత కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు చెప్పారు, ఈ సందర్భంగా ఈ ఎన్ సి (జనరల్) అంజద్ హుస్సేన్ మాట్లాడుతూ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ రస్ , ఈ ముగ్గురము ఫ్రం ఇంజనీర్ చీఫ్ టు ఫీల్డ్ డిజైనర్స్, అందరమూ వచ్చి ఇన్స్పెక్షన్ చేసుకున్నాము, రివిట్మెంట్ యాక్చువల్గా కింద ఎంతవరకు పోవాలి, టెక్నికల్ గా ఏమనుకున్నామంటే, స్టెప్ వైస్ గ, స్లోగా, వాటర్ దించుకుంటూ, డ్యామ్ యొక్క రివిట్మెంట్ ఆవై, ఎంతవరకు ఏం డ్యామేజ్ అయి ఉంది, దానికి కావలసిన ప్లాన్ చేసుకొని, అందరము మినిట్స్ ఆఫ్ మీటింగ్ రాసుకొని, గవర్నమెంట్ కు సబ్మిట్ చేసుకుంటామని, వాళ్ల దగ్గర నుంచి పర్మిషన్ తీసుకొని, మెల్లగా స్టెప్ వైస్ గా పనులు ప్రారంభిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ,ఈ ఎన్ సి (జనరల్ ) అంజద్ హుస్సేన్, ఈ ఎన్ సి (మిషన్ భగీరథ ) కృపాకర్ రెడ్డి, (డిజైన్) చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ టెక్నికల్ ,( హెచ్ఎండబ్ల్యూఎస్ ) సుదర్శన్ రెడ్డి, సీజీఎం( హెచ్ఎండబ్ల్యూఎస్ ) సుదర్శన్, సిజిఎం ( హెచ్ఎమ్డబ్ల్యూఎస్ )బ్రిజేష్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్(సంగారెడ్డి ) ఎస్ ఈ పోచమల్లు (సంగారెడ్డి ) తదితరులు పాల్గొన్నారు.....






## బిల్ కల్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో గడిల ప్రభాకర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి బి ల్కల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడీల ప్రభాకర్ ఐకెపి ఎపిఎం సమ్మయ్య, మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని గడిల ప్రభాకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల లీడర్లు చిన్న సంఘాల సభ్యులు గ్రామ ఆడపడుచులు గ్రామ పెద్దలు అధికారులు ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి నాగయ్య వీబికే కార్యక్రమంలో పాల్గొన్న తెలిపారు

## మీ కష్టార్జితం మీ డబ్బు మీ నిర్ణయం మన మాంగళ్య జ్యువలరీతోనే సాధ్యం



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వైరా రోడ్లో మాంగళ్య జ్యువెలర్స్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రోప్రైటర్ రాజేష్ కుమార్ ఉష మాట్లాడుతూ ఖమ్మం గత 12 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం మీకు ఆనందాన్ని నింపే విధంగా ప్రపంచ ప్రఖ్యాత గాంచిన కంపెనీలచే మీకు నచ్చిన మెచ్చిన ఆభరణాలను తయారుచేసి నూరుశాతం ఆల్ మార్క్ జ్యువలరీ ఇవ్వబడును తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా మరియు మన గతాన్ని మర్చిపోకుండా ఉండే విధంగా అనుభవంతులచే చేయించి మీకు మరియు మీ కుటుంబ సభ్యుల కన్న బంగారు కలలను అనుగుణంగా బంగారు ఆభరణాలు మన మాంగళ్య జ్యువెలరీలో అందుబాటులో కలవు దీనికి మీ అందరి ఆధర అభిమానాలు మా మీద ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో బంధువులు నాయకులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 24 :** జిల్లా కేంద్రంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్,ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల అభివృద్ధి,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 24:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 126 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ డివిజన్ లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళ సాధకారతకు మరో అడుగు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ డివిజన్ లోని, సంగుపేట్,లక్ష్మీదేవి గార్డెన్,లో ఇందిరా మహిళా శక్తి - మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది, కోలాటాలతో మహిళలు స్వాగతం పలుకగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ %డ% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు, అందోల్, పులికల్, వట్టిపల్లి, చౌటకూర్, మండలాల మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, సిరిసిల్ల చీరల కేంద్రంలో తయారైన నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పక్షాన, ప్రతి ఆడబిడ్డకు, అందిస్తున్న ఇందిరమ్మ చీర మహిళ ఐక్యతకు ప్రతీక అన్నారు, కోటి మంది మహిళలను, కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటే, ఆర్థిక ప్రగతి సాధ్యం అని అన్నారు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు, కొత్త సంఘాల్లో సభ్యులుగా చేర్చి, కొత్త సంఘాల ఏర్పాటుకు సమైక్య సభ్యులు సహకరించాలని సూచించారు, తెల్ల రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు,ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, మీనా,జిల్లా సమైక్య సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు......




# రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 24:** ఈ నెల 25వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఒకేసారి నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.




సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెసులో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రేపు బుధవారం (25వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఒకేసారి నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక) సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మరియు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందుగానే సమాచారం అందించడం ద్వారా వారితో సమన్వయం చేసుకుంటూ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా ఏర్పాట్లను నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ చొరవ రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇప్పటికే రెండు మూడు దశల్లో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, ఈ నెల 25వ తేదీన మహిళా సంఘాలకు మరో పెద్ద ఎత్తున పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేయడం పట్ల డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు అందుకోవడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను ప్రత్యేక శ్రద్ధ మరియు సమన్వయంతో విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను ఆయన అభినందించారు.




ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డిఓ సాంబశివరావు, హౌజింగ్ పిడిరమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 24 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతానికి చెందిన అల్లి లచ్చయ్య తనకు వేంపల్లి శివారులో గల పట్టా భూమిలో ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరొక చోటికి మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు అనిల్ తమ గ్రామంలో దాదాపు 800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి ధాన్యం సాగు చేస్తున్నామని,తాము ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న భవన నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో 2021- 25 విద్యా సంవత్సరాలలో జరిగిన బి ఏ ఎస్ లో సీట్లు పొందిన విద్యార్థుల జాబితా పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రతినిధి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తన దరఖాస్తులో స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో రిజర్వేషన్ ప్రకారం బి.సి. లకు స్థానాలను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అపరిష్కృత సమస్యల సాధనకై 30 గంటల నిరాహారదీక్ష కు అనుమతి కోరుతూ

### ఏసీపీ రమణమూర్తి కి వినతి పత్రం



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం గత మార్చి2024 నుండి రిటైరైన ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభత్వం నుండి రావలసిన పెన్షన్ ప్రయోజనాలను చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో పిఆర్టియు పెన్షన్ ప్రయోజనాలను టీఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం పదవి విరమణ ప్రయోజనాలు జిపిఎఫ్సొమ్ము పెండింగ్ లో ఉన్న 5 డీఏ లను పెండింగ్ బిల్స్ మంజూరి, 2023 పి ఆర్ సి ప్రకటన జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లో పెండింగ్ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈనెల 27 ఉదయం 8:00 గంటల నుండి 28 సాయంత్రం 05:00 గంటల వరకు కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద దర్నా శిబిరంలో 30 గంటల నిరాహారదీక్షకు అనుమతించ వలసిందిగా కోరుతూ ఏసీపీ రమణమూర్తి కి వినతి అందించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ ఖమ్మం జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు కట్టా శేకర్ రావు మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# కొత్లాపూర్ లొ ఇందిరమ్మ చీరల పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 24(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ గారి ఆదేశాలమేరకు కొత్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కానుకగా ఇందిరమ్మ చీరల కార్యక్రమం చేపట్టటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వైద్యనాథ్ డీలర్ రాములు నల్లోల్ల ప్రభాకర్%బాజ% సెల్ జిల్లా సెక్రటరీ కోమారి మన్మోహన్ మల్లికార్జున్ ఉపసర్పంచ్ రాములు మార్కెట్ డైరెక్టర్ శివరాజ్ నీలి ప్రభు బస్వారాజ్ మధుకర్ యువనాయకులు మోహన్ రెడ్డి హన్మంత్ రెడ్డి శీలపల్లి నవీన్ వి బి కేలు ప్రకాష్ బాలకృష్ణ సత్యనారాయణ పరిగి క్రిష్ణ మోహన్ ముకేశ్ మాజీ వార్డ్ మెంబర్ ఈడిగి వెంకటేష్ కావాలి బిచ్చయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్నె సంగమేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఏ పండుగ ఉందని బతుకమ్మ చీరలు పంపిణి చేస్తున్నరు.పట్లూరు బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జి. అశోక్.



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 24(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం, ఏ పండుగ ఉందని బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారు, స్థానిక ఎలక్షన్ల పండుగ నా, 6 గ్యారంటీలు అడుగుతారన్న భయమా,గత రెండు సంవత్సరాలనుండి మహిళలకు ఊరిస్తూ ఊరిస్తూ నేడు గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికషన్ విడుదల చేసి ఓట్ల కోసం బతుకమ్మ చీరలు పంపిణి చేపట్టడం దిగజారుడు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని పట్లూరు బి ఆర్ యస్,గ్రామ కమిటీ అధ్యక్షులు జి. అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఇచ్చే చీరలన్న మొత్తం మహిళలకు ఇవ్వకుండా కేవలం డ్వాక్రా సంఘ సభ్యులకు మాత్రమే ఇస్తున్నారు. మిగతా మహిళల సంగతి ఏంటి.గత శాసనసభ ఎన్నికలలో 6 గ్యారంటీల పేరుతో ప్రజలకు ఆశ జూపి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలయాపన చేసి నేడు ఎన్నికల ముందు బతకమ్మ చీరాల పంపిణి చేపట్టడం కేవలం ఎన్నికల కోసమే పంపిణి చేస్తున్నారు అని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తానన్న నెలకు 2500/-, చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీ లు, వృద్దులకు 4000/- పింఛను, వికలాంగులకు 6000/- పింఛన్,రైతులకు ఎకరాకు 15000/-, రెండు లక్షల రుణ మాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవేమి గుర్తుకు రాణి సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంవస్థల ఎన్నికల కోసం చీరల పంపిణి చెపట్టారని విమర్శించించారు. ప్రజల మీద ప్రేమ కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ కొండయ్య వాండ్ల శ్రీను , అసిఫ్ తదితరులు బి ఆర్ ఎస్,నాయకులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com